రెండవ పంచవర్ష ప్రణాళిక

ఆదిలాబాదు జిల్లా

1959-60

ప్రణాళిక, అభివృద్ధి శాఖ.
ఆంధ్రప్రదేశ్.

25 n. p.

మనవి మాట

రాజ్య ప్రణాళికలోని జిల్లావారీ వివరాలు చూపే జిల్లా ప్రణాళికల వరసలో 1959–60 సంవత్సరానికి సంబంధించిన ఈ ప్రచురణ నాలుగవది. పుస్తకం మొదటి భాగంలో జిల్లాకు సంబంధించిన సాధారణ గణాంక సమాచారం చేర్చబడింది. నేటివరకు సేకరించబడిన సమాచారం ఇందులో చేర్చబడింది. దానితోపాటు రెండవ పంచవర్ష ప్రణాళిక క్రింద రాజ్య ప్రభుత్వం నాలుగవ సంవత్సరంలో నిర్వహించదలచిన కార్యక్రమస్వరూపం కూడ క్లుప్తంగా యివ్వబడింది. ఇక రెండవ భాగంలో తంతి, తపాలాశాఖ, రైలుమార్గాల అభివృద్ధిలో సహా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను గురించి వివరింపబడింది. ఈ ప్రచురణ జిల్లా పరిషత్తులకు కొంత ఉపయోగకరంగా ఉంటుందని ఆశించబడడంవల్ల, దీనిని మెరుగుపరచేటందుకు జిల్లా పరిషత్తులు సూచనలు చేయగలవని ఆశించబడుతున్నది. సూచనలు ఎవరు పంపినా కృతజ్ఞతతో స్వీకరించబడతాయి. వాటిని హైదరాబాదులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రణాళికా శాఖ డిప్యూటీ కార్యదర్శిగారికి పంపవచ్చును.

హైదరాబాదు
13–12–1959

సి. నరసింహం
ప్రభుత్వ ప్రణాళిక, స్థానిక
పరిపాలనా శాఖ కార్యదర్శి.

విషయసూచిక

మొదటిభాగం

సాధారణ విషయాలు

సాధారణ విషయాలు

విస్తీర్ణం వర్గీకరణ

ఈ జిల్లా విస్తీర్ణం 6,242 చదరపుమైళ్ళు. ఇందులో 3 రెవిన్యూ డివిజన్లు, 10 తాలూకాలు ఉన్నాయి. 1956-57 సంవత్సరంలో ఈ జిల్లాలోని భూమి క్రింది విధంగా వర్గీకరించబడింది.

	విస్తీర్ణం ఎకరాలలో	మొత్తం విస్తీర్ణంలో శాతం
మొత్తం భూమి విస్తీర్ణం	41,30,163	—
అడవులు	10,81,722	28.8
బీడుభూమి, సాగు క్రిందకు రాని భూమి	4,30,745	12.0
వ్యవసాయేతర పనులకు ఉపయోగింపబడుతున్న భూమి	1,82,843	5.1
సాగుకు లాయకి అయిన బంజరు	1,83,197	5.1
శాశ్వత పచ్చిక బీళ్లు, ఇతర పచ్చిక బయళ్లు	1,46,603	4.1
సాగు చేయబడే నికరపు విస్తీర్ణంలో చేర్చబడని నానారకాల చెట్లు, తోటలు పంటలు ఉండే భూమి	27,347	0.6
ప్రస్తుత బంజర్లు	1,26,439	3.5
ఇతర బంజర్లు	1,23 823	3 5
సాగు చేయబడే నికరపు విస్తీర్ణం	13,35,390	37.3
ఒకసారికి మించి సాగు చేయబడే భూమి	8,438	0.2
మొత్తం పంట భూమి	13,44,318	37 5

వేర్వేరు ఋతు పవనాల వల్ల వర్షపాతం

(అంగుళాలలో)

	1956–57	1955–56	సామాన్యంలు
నైరుతి ఋతు పవనాలు	39.6	50.4	35.3
ఈశాన్య ఋతు పవనాలు	7.3	6.4	2.9
శీతాకాలం	0.1	0.5	1.1
వేసవికాలం	3.5	3.3	2.0
మొత్తం	50.5	60.6	41.3

నీటివసతులు, నీటిపారుదల

చెరువులు, బావులు నీటి పారుదలకు ముఖ్యాధారాలు. నీటి పారుదల జరిగే భూమిలో చాలవరకు వరి, చెరకు, గోధుమ పండించబడతాయి. ఈ జిల్లాలోని నీటివసతులు, వాటివల్ల నీటి పారుదల జరిగే విస్తీర్ణం వివరాలు క్రింద ఇవ్వబడినాయి.

నీటివసతులు

1. ప్రభుత్వ కాలువలు	3
2. ప్రయివేటు కాలువలు	...
3. బావులు	
(ఎ) గొట్టపు బావులు	...
(బి) నీటి పారుదలకొరకు మాత్రమే ఉపయోగించబడే ఇతర బావులు	...
(i) ప్రభుత్వంవారివి.	
(ఎ) రాతికట్టడం గలవి	121
(బి) రాతికట్టడం లేనివి	145
(ii) ప్రయివేటు వ్యక్తులవి.	
(ఎ) రాతికట్టడం గలవి.	...
(బి) రాతికట్టడం లేనివి	...

4. గృహకృత్యాలకు మాత్రము ఉపయోగించబడుతున్న బావులు		3,266
5. ఉపయోగంలో లేని బావులు		656
6. రిజర్వాయర్లు		...
7. చెరువులు		
(ఎ) నూరు ఎకరాలకన్నా ఎక్కువ అయకట్టు గలవి		81
(బి) నూరు ఎకరాలకన్నా తక్కువ అయకట్టు గలవి		1,159

నీటిపారుదల జరుగుచున్న భూమి విస్తీర్ణం

1. ప్రభుత్వ కాలువల ద్వారా	...	12,621
2. ప్రయివేటు కాలువల ద్వారా	...	3
3. చెరువులద్వారా	...	57,146
4. బావుల ద్వారా	...	—
(ఎ) కేవలం నీటిపారుదలకు ఉపయోగించబడేవి	...	21,104
(బి) ఇతర నీటి పారుదల వనరులకు తోడ్పడేవి	...	—
(సి) ఇతర వనరులు (ఊటకాలువలు మొదలయినవి)	...	939
5. నీటి పారుదల జరుగుచున్న మొత్తం భూమి	...	72,80,030
6. పంటపండే నికరపు భూమిలో నీటి పారుదల జరిగే నికరపు భూమి శాతం	...	5 4
7. ఒకే సంవత్సరంలో ఒకసారికంటె ఎక్కువగా నీటిపారుదల జరిగే భూమి విస్తీర్ణం	...	4,477
8. నీటిపారుదలవల్ల పంటలుపండే మొత్తం భూమి విస్తీర్ణం	...	77,290
9. పంటపండే మొత్తం విస్తీర్ణంలో నీటిపారుదల జరిగే విస్తీర్ణంయొక్క శాతం	...	5.7
10. స్వంత ఆయకట్టు ఉండే బావులు	...	—

11. గుర్తించబడిన నీటిపారుదల వసరులకు తోడ్పడే బావులు	...	—
12. నీటిపారుదల జరిగే మొత్తం నికరపు విస్తీర్ణంలో స్వంత ఆయిల్ ఇంజన్లుండే బావుల ద్వారా నీటిపారుదల జరిగే విస్తీర్ణం యొక్క శాతం	...	—
13. ఆయిలు ఇంజన్ల సంఖ్య	...	—

పంటలు

వరి, జొన్న, యీ జిల్లాలో పండించబడే ముఖ్యమైన ఆహారపంటలు. సగటున 1 02 లక్షల ఎకరాల్లో వరి, 4 96 లక్షల ఎకరాల్లో జొన్న పండించబడుతున్నాయి. ఆహారపంటలు పండించబడే మొత్తం భూమి ?.27 లక్షల ఎకరాలు. మొత్తం సాగుచేయబడే భూమిలో ఇది 71 53 శాతం వుంటుంది నూనె విత్తనాలు కూడ పండించబడతాయి. వాటిలో కుసుమలు ఎక్కువ ప్రాంతంలో పండించబడతాయి. సాగుచేయబడే భూమి విస్తీర్ణం, 1956-57 సం. లో పండించబడిన పంటల వివరాలు క్రింద ఇవ్వబడినవి:

	విస్తీర్ణం (ఎకరాలలో)	మొత్తం పంట (టన్నులలో)
I తృణధాన్యాలు.		
1. వరి	1,13,690	*29,540
2. గోధుమ	22,966	1,250
3. జొన్న	5,02,631	1,02,240
4. సజ్జ	127	10
5. బార్లి	15	—
6. మొక్కజొన్న	43,011	11,630
7. రాగి	128	10
8. కొర్ర	526	50
9. వరగు	1,476	140
10. సామలు	1,964	190
11. ఇతర తృణధాన్యాలు	234	20
మొత్తం తృణధాన్యాలు	6,75,768	1,45,080

*బియ్యం

II పప్పు ధాన్యాలు

1. శనగలు	28,574	2,610
2. పెసలు	78,654	3,930
3. కందులు	53,475	6,480
4. మినుములు	21,476	2,239
5. ఉలవలు	28,152	1,750
6. ఇతర పప్పుధాన్యాలు	29,607	2,[illegible]60
మొత్తం పప్పు ధాన్యాలు	2,39,918	19,230

III సంబారాలు

1. పోకచెక్కలు	—	—
2. మిరపకాయలు	29,336	2,810
3. అల్లం	—	—
4. పసుపు	1,253	—
5. వెల్లుల్లిపాయలు	267	—
6. ధనియాలు	5,825	—
7. చింతపండు	—	—
8. ఇతర సంబారాలు	7	—
మొత్తం సంబారాలు	36,788	2,810

IV చెరకు పంటలు

1. చెరకు	135	180
2. తాటిబెల్లం	—	—
3. ఇతరములు	—	—
మొత్తం చెరకుపంటలు	135	810

V పండ్లు, కూరగాయలు	...	
1. (ఎ) తాజాపండ్లు		
(i) అరటిపండ్లు	24	—
(ii) నిమ్మజాతికిచెందిన పండ్లు	148	—
(iii) మామిడిపండ్లు	680	—
(iv) ఇతర తాజాపండ్లు	51	—
మొత్తం తాజాపండ్లు	903	—
(బి) ఎండుపండ్లు		
మొత్తం తాజాపండ్లు ఎండుపండ్లు	903	—
2. కూరగాయలు		
(ఎ) బంగాళా దుంపలు	—	—
(బి) కర్రపెండలము	7	—
(సి) చిలగడ దుంపలు	8	—
(డి) ఉల్లిగడ్డలు	178	480
(ఇ) ఇతర కూరగాయలు	2,299	—
మొత్తం కూరగాయలు	2,492	480
మొత్తం పండ్లు, కూరగాయలు, దుంపపంటలతో సహా	3,395	480
VI వివిధరకాలకు చెందిన ఇతర ఆహార పంటలు ..	—	—
మొత్తం ఆహారపంటలు	9,56,004	—

ఆహారేతర పంటలు

I నారలు		
1. ప్రత్తి	2,00,401	28,440
2. బొంబాయి జనుము	2,960	4,580
3. జనుము	3,120	—
4. ఇతర నారలు	9	—
మొత్తం నారలు	2,06,500	33,020
II నూనె విత్తనాలు		
(ఏ) ఆహారంలో ఉపయోగించబడేవి		
(i) వేరుశెనగ	20,965	6,100
(ii) కొబ్బరి	—	—
(iii) నువ్వులు	94,818	4,540
(iv) రేప్ విత్తనాలు, ఆవాలు	391	—
(v) కుసుములు	221	—
(vi) ఇతరములు	18	—
మొత్తం	1,16,413	10,640
(బి) ఆహారంలో ఉపయోగించ బడనివి.		
(i) ఎల్లగిసె విత్తనాలు	39,659	—
(ii) ఆముదాలు	10,775	740
(iii) నిగర్ విత్తనాలు	7,976	—
(vi) ఇతరములు	108	—
మొత్తం ఆహారంలో ఉపయోగించబడని నూనెగింజలు	58,518	740

మొత్తం నూనెవిత్తనాలు	1,74,981	11,880
III అస్తకం రంగులు, తోళ్ళ పరికరాలు		
IV మందులు, మత్తు పదార్థాలు.		
1. కాఫి	—	—
2. జనుము	—	—
3. తమలపాకులు	2	—
4. పొగాకు	1,170	280
5. ఇతరమందులు, మత్తుపదార్థాలు	—	—
మొత్తం మందులు, మత్తు పదార్థాలు	1,170	280
V పశుగ్రాసపు పంటలు	5,711	—
VI పచ్చి ఎరువు పైరులు		
1. జనుము	—	
2. నీలిమందు	—	
3. ఇతరములు	—	—
మొత్తం	—	
VII వివిధ ఆహారేతర పంటలు	—	
i మొత్తం ఆహారేతర పంటలు	3,83,214	
ii మొత్తం పంట భూమి	13,44,318	
iii ఒకసారికి మించి పంటపండే భూమి	8,438	
iv నికరపు పంటభూమి	13,35,880	

స్థానిక పరిపాలన

30–9–1959 తేదీ నాటికి ఈ జిల్లాలో అదిలాబాదు, నిర్మల్ లలో 2 పిటీ మునిసిపాలిటీలు, చిన్నూరు, ఆసిఫాబాదు, సిర్పూరు, కాగజ్‌నగర్

మంచిర్యాల, ఖానాపూరు (మెహల్), బోత్. ముధోలు, భైంసాలలో 9 టౌను మునిసిపాలిటీలు, 113 పంచాయితీలు ఉన్నాయి.

తపాలా ఆఫీసులు

1–4–1959 తేదీనాటికి యీ జిల్లాలో 79 సబ్ – ఆఫీసులు, 110 బ్రాంచి ఆఫీసులు, 8 పబ్లిక్ కాల్ అఫీసులు ఉన్నాయి.

రైలుమార్గాలు

బ్రాడు గేజి రైలు మార్గం ఈ జిల్లాలో దక్షిణం నుండి ఉత్తరానికి పోతుంది. ఆసిఫాబాదు ఈ జిల్లాలోని ముఖ్యమైన రైలు స్టేషను. బెల్లంపల్లి, రాచ్చిరోడ్డు, మంచిర్యాల, కొత్తపేట (కాగజ్‌నగర్), మక్డి, సిర్పూరు టౌను—యివి యితర స్టేషనులు. ముఖేడ్ నుండి ఆదిలాబాదుకు ఒక మీటరు గేజి రైలుమార్గం కూడ ఉంది. ఈ మార్గంలో 6 స్టేషనులు ఉన్నాయి.

రోడ్లు

1-4-59 తేదీనాటికి ఈ జిల్లాలో 624 మైళ్ళరోడ్లు ఉన్నాయి. అవి ఈ క్రింది విధంగా వర్గీకరించబడినాయి.

1.	జాతీయ రహదారులతో సహా ప్రభుత్వ రహదారుల శాఖచే నిర్వహించబడుతున్న రోడ్లు.	...	317
2.	మునిసిపాలిటీలచే నిర్వహించబడుతున్న రోడ్లు	...	15
3.	స్థానిక సంస్థలచే నిర్వహించబడుతున్న రోడ్లు	...	292
	మొత్తం	...	624

సహకారం

30–6–1957 తేదీ నాటికి ఈ జిల్లాలో 1 ప్రభుత్వ మరియు కేంద్ర పరపతేతర సంఘం, 842 వ్యవసాయ సహకార సంఘాలు. 58 వ్యవసాయేతర సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో సభ్యుల సంఖ్య వరసగా 421; 51,767 మరియు 4,371.

విద్య

1956-57 సం. లో ఈ జిల్లాలో ఉన్న విద్యాసంస్థల సంఖ్య క్రింద ఇవ్వబడింది :-

1.	ఉన్నతపాఠశాలలు	...	3
2.	మాధ్యమిక పాఠశాలలు	...	10
3.	ప్రాథమిక పాఠశాలలు	...	597
4.	వయోజన విద్యాకేంద్రాలు	...	25
5.	ప్రత్యేక పాఠశాలలు, వృత్తివిద్యా కేంద్రాలు	...	1
6.	కళాశాలలు	...	—
	మొత్తం	..	636

వైద్యం, ఆసుపత్రులు

1956-57 సం. లో ఈ జిల్లాలో 6 జనరలు ఆసుపత్రులు, 15 వైద్య శాలలు ఉన్నాయి.

రెండవ ప్రణాళికలోని నాలుగవ సంవత్సరపు కార్యక్రమ స్వరూపం

రాజ్య ప్రభుత్వోద్యోగులు ప్లానింగు కమిషను ఉద్యోగులతోను, కేంద్ర మంత్రాంగశాఖల ఉద్యోగుల తోను సంప్రదింపులు జరిపిన తరువాత రెండవప్రణాళిక యొక్క నాలుగవ సంవత్సరపు కార్యక్రమం క్రింద రు.37.66 కోట్ల మొత్తాన్ని ఖర్చు పెట్టడానికి నిర్ణయించబడింది. కానీ రాజ్యప్రభుత్వం వారు వివిధ విషయాలను పరిశీలించిన మీదట, ప్రణాళిక, అభివృద్ధి విషయాలను గురించి సలహాల నిచ్చుటకు ఏర్పాటు చేయబడిన రాజ్యసలహా సంఘములో ఈ విషయాన్ని సమగ్రంగా చర్చించిన మీదట యీ సంవత్సరంలో ఖర్చు పెట్టదలచిన మొత్తం రు. 42.03 కోట్లకు పెంచటానికి నిశ్చయించబడింది. ఈ విధమైన హెచ్చింపు చేయటానికిగల ముఖ్య కారణాలు క్రింద ఇవ్వబడినాయి.

(i) ఈ సంవత్సరపు ప్రణాళికా మొత్తాన్ని హెచ్చించక పోయినట్లయితే రెండవ ప్రణాళిక యొక్క చివరి సంవత్సరంలో పూర్తి చేయ వలసిన పనులు ఎక్కువగా మిగిలిపోతాయి;

(ii) ఎక్కువచేయబడిన మొత్తాన్ని ఖర్చు పెట్టేటందుకు తగినంతగా రాజ్య పరిపాలనాయంత్రాంగం సంసిద్ధం చేయబడింది;

(iii) ఇంతకు ముందే కలిగించబడిన ఆదాయ మార్గాలనన్నిటిని పూర్తిగా వినియోగించు కోవలసిన అవసరం ఎంతో ఉంది;

(iv) రాజ్య ప్రభుత్వం యొక్క ఆదాయ మార్గాలు కూడ ఈ పాటి ప్రణాళికను అమలుపరటానికి తగినంతగా ఉన్నాయి.

ప్రతిఅభివృద్ధి కార్యక్రమం క్రిందా కేటాయించబడిన మొత్తం పెంచ బడింది. ఆ వివరాలు మొదటి పట్టికలో చూడవచ్చును.

యీ సంవత్సరంలో చేయబడిన కేటాయింపు ఇదివరకటి సంవత్సరాలలో చేయబడిన కేటాయింపు అన్నిటికన్నా ఎక్కువ. నిరుటి సంవత్సరం మొదటిసారిగ చేయబడిన ప్రణాళిక కేటాయింపు కంటె ఈ సంవత్సరం మొదటి సారిగ చేయబడిన ప్రణాళిక కేటాయింపు రు. 12 కోట్ల ఎక్కువ. నిరుటి సంవత్సరం సవరించబడిన ప్రణాళిక కేటాయింపు కంటె ఈ సంవత్సరం సవరించబడిన ప్రణాళిక కేటాయింపు రు. 7 కోట్లు ఎక్కువ. రెండవ ప్రణాళిక యొక్క మొదటి నాలుగు సంవత్సరాలలోను కేటాయించ బడిన ప్రణాళికా మొత్తం వివరాలు రెండవ పట్టికలో చూడవచ్చును.

ప్రతి అభివృద్ధి కార్యక్రమం క్రింద చేయబడిన కేటాయింపు ఎక్కువ చేయబడటం ఇక్కడ గమనించవచ్చును. అయితే వివిధ విషయాల పద్దుక్రింద చేయబడిన కేటాయింపు మాత్రం కొంతవరకు తగ్గింది. 1958-59 సంవత్సరం తో పోల్చి చూసినట్లయితే ఈ సంవత్సరం పరిశ్రమలు, రవాణా, సాంఘిక కార్యక్రమాల క్రింద ఎక్కువ మొత్తం కేటాయించబడింది. ముందుసంవత్సరాల్లో మాదిరిగానే ఈ సంవత్సరం కూడ వివిధ కార్యక్రమాలకు తగిన ప్రాధాన్య మివ్వ బడింది.

యీ సంవత్సరం లో అమలు జరుపబడే పథకాల వివరాలు, కేటాయించబడిన మొత్తం వివరాలు, సాధించ దలచిన లక్ష్యాలను గురించి సమగ్ర వివరణలు రెండవ భాగంలో చూడవచ్చును.

ఈ సంవత్సరపు కార్యక్రమాన్ని గురించి సంగ్రహంగా తెలిపేటందుకు గాను 1959-60 సంవత్సరంలో సాధించదలచిన లక్ష్యాలవివరాలు క్రింద తెలుపబడినాయి.

లక్ష్యాలవివరాలు

పద్దు		యూనిట్లు	1959—60 సంవత్సరపు లక్ష్యాలు
వ్యవసాయం			
1.	ఆహారధాన్యాల ఉత్పత్తి	000 టన్నులు	
(i)	పెద్దతరహా నీటిపారుదల పనులు	,,	190 60
(ii)	చిన్న తరహా నీటిపారుదల పనులు	,,	38.70
(iii)	భూమి అభివృద్ధి	,,	44 50
(iv)	ఎరువులు, రసాయనిక ఎరువులు	,,	43.00
(v)	మేలురకం విత్తనాలు	,,	21.00
(vi)	సస్యరక్షణ	,,	—
(vii)	పై కార్యక్రమాల క్రింద ఉత్పత్తికి గాను కేటాయింపు చేసిన తరువాత మేలురకం వ్యవసాయ విధానాలను అవలంబించటానికి	,,	89.60
		,,	427.40
	ఆహారేతర పంటలవల్ల తగ్గింపు	,,	11.30
			416.10

చిన్న తరహా నీటిపారుదల పనులు	000 ఎకరాలు	
నీటిపారుదల జరుగుచున్న విస్తీర్ణం	—	వివరాలు అందుబాటులో లేవు
విత్తనాల క్షేత్రాలు	సంఖ్య	188
(i) విత్తనాల క్షేత్రాల స్థాపన కోసం భూమి స్వాధీనం చేసుకోబడినట్టి క్షేత్రాలు	—	—
(ii) వ్యవసాయ కార్యక్రమాలు ప్రారంభించబడిన క్షేత్రాల సంఖ్య	—	—
(iii) విత్తనాల ఉత్పత్తిని ప్రారంభించిన క్షేత్రాలు.	—	—
ఎరువులు		
(i) పట్టణాల్లో కంపోస్టు ఎరువు తయారి	000 టన్నులు	245.16
(ii) గ్రామాల్లో కంపోస్టు ఎరువు తయారి	,,	ప్రతి పంచాయతీలోను 75 టన్నులు.
(iii) పచ్చి ఎరువులు	,,	0.40
రసాయనిక ఎరువులు	000 టన్నులు	
(i) అమ్మోనియం సల్ఫేటు	,,	148.40
(ii) సూపర్-ఫాస్ఫేటు	,,	47.60
(iii) యూరియా	,,	19.50
(iv) అమ్మోనియం నైట్రేటు	,,	27.50
(v) కాల్షియం అమ్మోనియం నైట్రేటు	,,	8.00
ప్రభుత్వంచే భూములలో స్థిరపరచబడే భూముల్లేని కుటుంబాలు	సంఖ్య	వివరాలు అందుబాటులో లేవు

2. పశు గణాభివృద్ధి

కీలక గ్రామ పథకం		
కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రాలు	సంఖ్య	11

కీలక గ్రామాలు	సంఖ్య	66

3. సహకార సంఘాలు

చిన్నతరహా సంఘాలు		
పటిష్ఠం చేయబడినట్టివి.	,,	1,000
క్రొత్తవి.	,,	1,000
సహకార వ్యవసాయ సంఘాలు	,,	12
సహకార వ్యవసాయ సంఘాలు	విస్తీర్ణం ఎకరాలలో	3,376

సహకార సంఘాల ద్వారా ఇవ్వబడే
వ్యవసాయ ఋణం

	రూపాయలు లక్షలలో	
స్వల్పకాలిక ఋణాలు	(సంవత్సరానికి) ,,	1,320
మధ్యకాలిక ఋణాలు	,,	130
ధీర్ఘకాలిక ఋణాలు	,,	171
మార్కెటింగు ఫైనాన్సు	,,	450

4. సామాజికాభివృద్ధి కేంద్రాలు

(జాతీయ విస్తరణ సేవా కేంద్రాల కార్యక్రమంతోసహా)

సంఖ్య	సంఖ్య	మొదటి దశ బ్లాకులు	26
		రెండవ దశ బ్లాకులు	20
జనాభా	మిలియన్లు		1.675
ఈ కార్యక్రమం క్రిందకు తీసుకొని రాబడిన గ్రామాల సంఖ్య	సంఖ్య		1,600

5. పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనులు

సంభవమయ్యే అదనపు నీటిపారుదల	000 ఎకరాలు	418
అదనంగా నీటిపారుదల కల్పించబడే భూమి	,,	418

6. విద్యుచ్ఛక్తి

అదనంగా ఉత్పత్తి చేయబడే	000	
విద్యుచ్ఛక్తి	కిలోవాట్లు	29,750
33 కిలోవాట్లకు మించిన		
ట్రాన్స్ మిషన్ లైన్లు	మైళ్ళు	290
33. కె. వి మరియు అంతకంటె		
తక్కువ ట్రాన్స్మిషను లైన్లు	మైళ్ళు	400
విద్యుతీకరణం చేయబడిన		
పట్టణాలు, గ్రామాలు	సంఖ్య	200

7. వరద నివారణ

రక్షణకల్పించబడే అదనపుభూమి	000	
	ఎకరాలు	48

8. రోడ్లు

నిర్మించబడిన కంకరరోడ్ల పొడవు	మైళ్ళు	29.4

9. విద్య

సంస్థలు	సంఖ్య	
ప్రాథమిక పాఠశాలలు,		
జూనియరు బేసిక్ పాఠ		
శాలలు కలుపుకొని	,,	1,600
జూనియరు బేసిక్ పాఠశాలలు	,,	419
మాధ్యమిక పాఠశాలలు,		
సీనియరు బేసిక్ పాఠశాలలు		
కలుపుకొని	,,	32
సీనియరు బేసిక్ పాఠశాలలు	,,	—
ఉన్నత పాఠశాలలు	,,	18
హైయ్యరు సెకండరీపాఠశాలలు	,,	10
బహుళార్థ సాధక పాఠశాలలు	,,	4
సాంకేతిక విద్యడిగ్రీ/ డిప్లొమా	,,	—
వివిధ తరగతుల్లో చేరే	,, డిప్లొమా	1,150
విద్యార్థులు	,, డిగ్రీ	360

I వ తరగతి నుండి V వ తరగతి వరకు	సంఖ్య	50,000
VI వ తరగతి నుండి VIII వ తరగతి వరకు	,,	20,910
IX వ తరగతి నుండి XI వ తరగతి వరకు	,,	6,900
ఉపాధ్యాయులకు శిక్షణ శిక్షణ పాఠశాలలలో చేర్చుకోబడే అభ్యర్థులు (బేసిక్, నాన్ బేసిక్ తరగతులు కలుపుకొని)	,,	2,250
శిక్షణ కళాశాలలలో చేర్చు కోబడే అభ్యర్థులు (బేసిక్, నాన్–బేసిక్ తరగతులు కలుపుకొని)	,,	200

10. ఆరోగ్యం

ఆరోగ్య కేంద్రాలు	సంఖ్య	
సామాజికాభివృద్ధి కార్యక్రమం క్రింద ఇతర కార్యక్రమాల క్రింద	,,	20
కుటుంబ నియంత్రణ కేంద్రాల సంఖ్య		
(i) పట్టణ కేంద్రాలు	,,	51
(ii) గ్రామీణ కేంద్రాలు	,,	44
శిక్షణ సౌకర్యాలు		
(i) డాక్టర్లు	,,	450
(ii) నర్సులు	,,	120
(iii) దాయీలు	,,	720
(iv) సహాయక నర్సు–మంత్రసానులు	,,	90
(v) మంత్రసానులు	,,	158

11. గృహావసతి.		
పారిశ్రామిక గృహనిర్మాణం		
నిర్మించబడిన యూనిట్లు	సంఖ్య	1,365
తక్కువ ఆదాయం గలవారికి గృహ నిర్మాణం		
నిర్మించబడిన యూనిట్లు	,, ఆర్.సి.ఎస్.	680
	,, డి.టి.పి.	180
12. కార్మికులు–కార్మిక సంక్షేమం		
వృత్తిపనివారికి శిక్షణ	,,	వివరాలు అందుబాటులో లేవు.
శిక్షణ కేంద్రాలు	,,	—
శిక్షణ ఇవ్వబడిన వారి సంఖ్య	,,	1,816
13. వెనుకబడిన తరగతులవారి సంక్షేమం.		
షెడ్యూల్డు తెగలు.		
స్కాలరుషిప్పులు	,,	2,465
సహాయం చేయబడిన కుటుంబాలు	,,	637
తెరవబడిన వైద్యాలయాలు	,,	—
నిర్మించబడిన రోడ్లు	మైళ్లు	78
షెడ్యూల్డు తెగలు		
స్కాలరుషిప్పులు	సంఖ్య	4,900
సహాయం చేయబడిన కుటుంబాలు	,,	850
విముక్త జాతులు		
స్కాలరుషిప్పులు	సంఖ్య	—
పునరావాసం కల్పించబడిన కుటుంబాలు	,,	275
ఇతర వెనుకబడిన తరగతులు		
స్కాలరుషిప్పులు	,,	5,730
సహాయం చేయబడిన కుటుంబాలు	,,	—

మొదటిపట్టిక

1959–60 సంవత్సరపు ప్రణాళికలో కేటాయించబడిన మొత్తాల వివరాలు

(రూపాయలు, లక్షలలో)

వరుస సంఖ్య	అభివృద్ధి కార్యక్రమం వివరం	1959–60 లో కేటాయింపు ఆంధ్ర	తెలంగాణా	ఆంధ్ర ప్రదేశ్	మొత్తం ప్రణాళిక కేటాయింపులో శాతం
1	2	3	4	5	6
	వ్యవసాయ కార్యక్రమాలు	687.142	373.080	1,060.222	25.23
1.	వ్యవసాయోత్పత్తి	120.710	47 180	167.890	4.00
2.	చిన్న తరహా నీటిపారుదల పనులు.	105.81	69.19	175.000	4.16
3.	భూమి అభివృద్ధి	5.300	—	5.300	0.13
4.	పశుసంవర్ధన	66.062	21.470	87 532	2.08
5.	పాడి పరిశ్రమ-పాల సరఫరా	12.550	15.940	28.490	0.68
6.	అడవులు	16.520	21.720	38.240	0.91
7.	భూసార రక్షణ	13.810	6.060	19.870	0.47
8.	మత్స్య సంవర్ధన	15.710	7.290	23.000	0.55
9.	సహకారం, గిడ్డంగులు, మార్కెటింగు	81.370	58.270	139.640	3.32
10.	వివిధ విషయాలు	3.000	1.360	4.360	0.10
11.	సామాజికాభివృద్ధి, జాతీయ విస్తరణ సేవా కార్యక్రమాలు	240.850	119.150	360.000	8.57
12.	పంచాయతీలను పటిష్ఠం చేయడం	5.450	5.450	10.900	0.26
	నీటిపారుదల, విద్యుచ్ఛక్తి	994.960	711.090	1,706.050	40.60
13.	బహుళార్థసాధక ప్రాజెక్టులు	445.000	255.000	700.000	16.66
14.	పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనులు	242.470	265.220	507.690	12,08

15.	విద్యుచ్ఛక్తి	307.490	190.870	498.360	11.86
	పరిశ్రమలు	219.720	75.410	295.130	7.02
16.	పెద్ద తరహా మధ్యతరహా పరిశ్రమలు	83 850	—	83.850	1.99
17.	గ్రామీణ పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు	88.750	54.630	143.380	3.41
18.	చేనేత పరిశ్రమలు	47.120	20.780	67.900	1.62
	రవాణా	145.920	64.430	210.350	5.01
19.	రోడ్లు	116.090	64.430	180.520	4.30
20.	రోడ్డు రవాణా	29.830	—	29.830	0.71
	సాంఘిక కార్యాక్రమాలు	514.980	361.826	876.806	20.86
21.	విద్య	188.670	134.610	323.280	7.69
22.	వైద్యం	88.060	61.940	150.000	3.57
23.	ప్రజారోగ్యం	46,540	30.390	76.930	1.83
24.	గ్రామీణ, పట్టణ నీటిసరఫరా	16.340	33.280	49 620	1.18
25.	గృహనిర్మాణం	46.17	66.08	112.250	2.67
26.	కార్మికులు, కార్మికసంక్షేమం	16.510	14.050	30.560	0.73
27.	వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల సంక్షేమం	40.920	14.350	55.270	1.32
28.	షెడ్యూల్డు తెగల సంక్షేమం	48.160	5,666	53.826	1.28
29.	స్త్రీ సంక్షేమం	4.110	1.460	5.570	0.13
30.	సాంఘిక సంక్షేమం	19.500	—	19.500	0.46
	వివిధ విషయాలు	49.250	4.710	53.960	1.28
31.	రాజధాని అభివృద్ధి	20.000	—	20.000	0.48
32.	మునిసిపలు రోడ్లు, అభివృద్ధి పనులు	11.590	—	11.590	0.28
33.	రేడియో ప్రసారం	4.860	1.670	6.530	0.15
34.	ప్రచారం	3.760	3.040	6.800	0.16
35.	అర్థగణాంక శాఖ	9.040	—	9.040	0.21
	మొత్తం	2,611.972	1,590.546	4,202.518	100.00

వ్యవసాయోత్పత్తి

విత్తనాల క్షేత్రాలు, విత్తనాల స్టోరు

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసా-యోత్పత్తిని ఎక్కువ చేసే ఉద్దేశంతో ప్రతి బ్లాకులోను ఒక విత్తనాల క్షేత్రాన్ని స్థాపించవలసిందిగా, ఒక విత్తనాల స్టోరును నిర్మించవలసిందిగా సిఫారసు చేస్తూ రాజ్య ప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వంవారు ఒకనమూనా పథకాన్ని సూచించారు. ప్రతి క్షేత్రంయొక్క వైశాల్యం సగటున 25 ఎకరాలు ఉంటుంది. ప్రతి క్షేత్రానికి సుమారు రు. 10,000 లు ఖరీదయ్యే ఒక విత్తనాల స్టోరు అనుబంధించ బడుతుంది. ఈ పథకం 1957–58 సం లో అమలు జరుపబడింది. ఇంతవరకు 65 విత్తనాల క్షేత్రాలు, 24 విత్తనాల స్టోర్లు ఏర్పాటు చేయబడినాయి. 47 విత్తనాల స్టోర్లు నిర్మాణంలో ఉన్నాయి. 1959–60 సం.లో 59 విత్తనాల క్షేత్రాలను, 59 విత్తనాల స్టోర్లను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు గాను ప్రణాళికలో రు. 24.60 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలో 5 విత్తనాల క్షేత్రాల్ని, 5 విత్తనాల స్టోర్లను ఏర్పాటు చేయటం కోసం పై మొత్తంలో రు 2.40 లక్షల మొత్తం ప్రత్యేకించబడింది.

విత్తనాల అభివృద్ధి, సరఫరా

మేలురకం వరి, జొన్న, గోధుమ, మొక్కజొన్న, కాయధాన్యాల విత్తనాలు రిజిస్టరయిన ఉత్పత్తిదారులనుండి కొనబడి ఈ పథకం క్రింద రైతులకు తక్కువ ధరలకు సరఫరా చేయబడతాయి. ఈ విధంగా సరఫరా చేయబడే వరి, గోధుమ, మొక్కజొన్న విత్తనాల ధర మణుగుకు రెండు రూపాయలు; జొన్నవిత్తనాల ధర మణుగుకు ఒక రూపాయి. తెలంగాణా ప్రాంతంలో ఈ పథకం 1956–57 సం. నుంచి అమలులో ఉన్నది. ఈ సంవత్సరంలో ఆంధ్ర ప్రాంతానికి కూడ ఈ పథకం క్రింది సౌకర్యాలను విస్తరింప చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకుగాను 1959–60 ప్రణాళికలో రు. 7.53 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 5.22 లక్షల మొత్తం ఆంధ్ర ప్రాంతంలో విత్తనాలను పంచటానికి వినియోగించ

బడుతుంది. మిగత రు. 2.31 లక్షల మొత్తం తెలంగాణా ప్రాంతంలో విని యోగించబడుతుంది. ఈ పథకం వల్ల ఈ జిల్లాలోని రైతులు కూడ ప్రయోజనం పొందుతారు.

గంధకం సరఫరా; సస్యరక్షణ పద్ధతులను అవలంబించటం

తెలంగాణా ప్రాంతంలో పంట తెగుళ్ళను, చీడలను నివారించేటందుకు పెద్ద ఎత్తున నివారణ చర్యలు తీసికోవటానికి వీలుగా వ్యవసాయ శాఖకు తగు సాధన సామగ్రిని సమకూర్చటమే ఈ పథకం యొక్క ఉద్దేశం. 1956-57 సం. లో ఈ పథకం అమలు జరుపబడి 1957-58, 1958-59 సంవత్సరాలలో కొనసాగించబడింది. ఈ సంవత్సరంలో 50 చేతి స్ప్రేయర్లను (పిచికారీలు), 60 డస్టర్లను (పొడి చల్లు సాధనాలు), 5 పవరు స్ప్రేయర్లను (విద్యుచ్ఛక్తితో పనిచేసే పిచికారీలు) కొని వ్యవసాయ శాఖకు సమకూర్చటానికి ప్రతిపాదింపబడింది. ఇంతేగాక 16,38,754 పౌన్ల గంధకంకూడ పంపకం చేయబడుతుంది. ఇందుకుగాను 1959-60 ప్రణాళికలో రు. 1.50 లక్షల మొత్తం కేటాయించబడింది. తెలంగాణా ప్రాంతంలో 40,000 ఎకరాల ప్రదేశం సస్యరక్షణ చర్యల క్రిందకు తీసుకు రాబడుతుందని ఆశించబడుతున్నది. ఈ జిల్లాలోని భూములు కూడ సస్యరక్షణ చర్యల క్రిందకు తీసుకురాబడతాయి. ఈ జిల్లాలోని రైతులకు 2,41,881 పౌనుల గంధకం కూడ సరఫరా చేయబడుతుంది.

ప్రైవేటు ట్రాక్టర్లతో వ్యవసాయం

భూములను దున్నుకోవటానికి రైతులకు సరఫరా చేసే నిమిత్తం వ్యవసాయశాఖవారి దగ్గర చాలినన్ని ట్రాక్టర్లు లేనందువల్ల ట్రాక్టర్లుగల ప్రైవేటు సంస్థలకు ట్రాక్టర్లతో భూమిని దున్నే పని అప్పగించ బడింది. ఇందుకోసం ఆ సంస్థలకు ఋణసహాయం కూడ చేయబడింది. ఈ పథకం కొనసాగించే నిమిత్తం ఈ సంవత్సరంలో రు. 0.05 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఈ జిల్లాలో దరఖాస్తు దారులెవరైనా ఉంటే వారికి కూడ ఈ పథకం క్రింద ఋణసహాయం లభిస్తుంది.

అధికాహారోత్పత్తి సిబ్బంది

తెలంగాణా జిల్లాలలోని జిల్లా వ్యవసాయశాఖాధికార్ల కార్యాలయాల్లో పని బాగా పెరిగింది. తదనుగుణంగా ఈ కార్యాలయాల్లో సిబ్బందిని పెంచటానికి ప్రతిపాదింప బడింది. 1957-58, 1958-59 సంవత్సరాలలో జిల్లా వ్యవసాయ శాఖాధికార్లకు పర్సనల్ అసిస్టెంట్లుగా పని చేసేటందుకు గాను 9 మంది డెమాన్‌స్ట్రేటర్లు, జిల్లా కార్యాలయాల్లో 9 మంది అప్పర్ డివిజను గుమాస్తాలు, 9 మంది లోయర్ డివిజను గుమాస్తాలు, 9 మంది టైపిస్టులు తాలూకా కార్యాలయాలలో 5 మంది లోయరు డివిజను గుమాస్తాలు నియమించబడినారు. వీరు ఈ సంవత్సరంలో కొనసాగించబడతారు. ఇందుకు రు. 0.98 లక్ష మొత్తం వ్యయమవుతుంది. ఇందులో రు. 0 11 లక్ష మొత్తం ఈ జిల్లాలో నియమించబడిన సిబ్బందిని కొనసాగించటం కోసం ప్రత్యేకించబడింది.

జీలుగ, జనుమువంటి పచ్చి ఎరువు విత్తనాల పంపకం

ఈ పథకం క్రింద ప్రణాళిక యొక్క మొదటి రెండు సంవత్సరాల కాలంలోను 239 టన్నుల పచ్చి ఎరువు విత్తనాలు రైతులకు పంపకం చేయబడినాయి. 1958-59 సం. లో (అనగా 1958 డిసెంబరు వరకు) 124 టన్నుల విత్తనాలు సరఫరా చేయబడినాయి. మణుగు ఒక్కంటికి ఒక రూపాయి చొప్పున ఫీటి అమ్మకంపై సబ్సిడీ ఇవ్వబడింది. 1959-60 సం.లో 6,300 మణుగుల విత్తనాలు తగ్గింపు ధరకు సరఫరా చేయబడతాయి. ఇందుకుగాను రు. 0 06 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.002 లక్ష మొత్తం ఈ జిల్లాలో 250 మణుగుల పచ్చి ఎరువు విత్తనాలను సరఫరా చేయటం కోసం కేటాయించబడింది.

పట్టణాల్లో కంపోస్టు ఎరువు తయారీ

తెలంగాణా ప్రాంతంలో ఉన్న సిటీ, టౌను మునిసిపాలిటీలలో ఎరువు ఉత్పత్తిని పెంచే ఉద్దేశంతో స్థానిక సంస్థలకు ఆర్థిక సహాయం చేయటానికి ప్రతిపాదింపబడింది. స్థానిక సంస్థలు చెత్త చెదారాల్ని కొనుగోలుచేసి వాటిని కంపోస్టు ఎరువుగా మార్చేటందుకు, దాని తయారి, పంపకాల మూలంగా వచ్చే నష్టాన్ని పూడ్చుకొనేటందుకు ఈ ఆర్థిక సహాయం ఉద్దేశించబడింది. ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలోను

ఈ పథకం క్రింద స్థానిక సంస్థలచే, 3.00 లక్షల టన్నుల కంపోస్టు ఎరువు ఉత్పత్తి చేయబడి పంచబడింది. 1959-60 సంవత్సరంలో 1.10 లక్షల టన్నుల కంపోస్టు ఎరువు ఉత్పత్తి చేయబడుతుందని ఆశించబడుతున్నది. ఇందుకుగాను ప్రణాళికలో రు 0.16 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.01 లక్ష మొత్తం ఈ జిల్లాలో 6,000 టన్నుల కంపోస్టు ఎరువు ఉత్పత్తికి గాను ప్రత్యేకించబడింది. ఇది 1,200 ఎకరాలలో ఉపయోగింపబడుతుంది. ఇందుమూలంగా 150 టన్నుల పంట అదనంగా పండుతుంది.

స్థానికంగా లభ్యమయ్యే చెత్త చెదారాలతో ఎరువుల తయారి

స్థానికంగా లభ్యమయ్యే చెత్త, చెదారాల నన్నిటిని ఉపయోగించి, అభివృద్ధికరమైన పద్ధతులలో కంపోస్టు ఎరువును తయారు చేయటం ద్వారా గ్రామసీమల్లో ఎరువు ఉత్పత్తి యొక్క స్థాయిని పెంచటమే ఈ పథకం యొక్క లక్ష్యం. మొట్టమొదటగా ఈ కార్యక్రమం బ్లాకు ప్రాంతాలలో మాత్రమే అమలు పరచటానికి, ఆ తరువాత రెండవ ప్రణాళికా కాలం పూర్తి అయ్యేలోపున అన్ని ప్రాంతాలకు ఈ కార్యక్రమాన్ని విస్తరింప చేయాటానికి ప్రతిపాదింప బడింది. 1957-58, 58-59 సంవత్సరాలలో రాజ్యంలోని 66 బ్లాకులలో ఈ పథకం అమలు పరచబడింది. స్థానికంగా లభ్యమయ్యే పదార్థాలతో ఎరువుల తయారిని అభివృద్ధి చేయటం గురించి 12,535 మంది రైతులకు శిక్షణ ఇవ్వబడింది. ఇద్దరు ఫీల్డు మెన్యూరియల్ అఫీసర్లు, 23 మంది కంపోస్టు ఇనస్పెక్టర్లు, 20 మంది ఫీల్డుమన్లు, ఒక అప్పర్ డివిజను గుమస్తా, ఇద్దరు లోయరు డివిజను గుమస్తాలు, ముగ్గురు టైపిస్టులు, నలుగురు జవానులతో కూడిన ప్రత్యేక సిబ్బంది కూడ ఈ పథకం క్రింద నియమించబడింది. ఈ సిబ్బందిని కొనసాగించటానికి, ఆంధ్ర ప్రాంతంలో 30, తెలంగాణా ప్రాంతంలో 17 — మొత్తం 47 బ్లాకులకు ఈ కార్యక్రమాన్ని విస్తరింపచేయటానికిగాను వర్తమాన సంవత్సరపు ప్రణాళికలో రు. 4.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంవత్సరంలో 13,000 మంది రైతులకు శిక్షణ ఇవ్వబడుతుందని ఆశింపబడింది. ఈ జిల్లాలోని క్రింది బ్లాకులకు యీ పథకం విస్తరింప చేయబడుతుంది. ఇందువల్ల ఈ జిల్లాలోని రైతులకు కూడ లాభం చేకూరుతుంది.

1. ముధోలు
2. ఆసిఫాబాదు

చేతితో నడుపబడే స్ప్రేయర్లను (పిచికారీలు), డస్టర్లను (పొడి చల్లు సాధనాలు) తగ్గింపు ధరకు సరఫరా చేయటం

పెద్ద ఎత్తున పంటలకు వ్యాధులు తగిలినప్పుడు త్వరగా సస్యరక్షణ చర్యలను తీసుకొనేటందుకు వీలుగా వ్యవసాయదారులు, సహకార సంఘాలు, పంచాయితీలు మొదలైనవి తగినన్ని స్ప్రేయర్లను, డస్టర్లను స్వంతంగా కలిగియుండేటట్లు చేయటమే ఈ పథకం యొక్క ఉద్దేశం. ఈ పరికరాలు సగం ధరకు సరఫరా చేయబడతాయి. మిగత సగంధర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. 500 చేతి స్ప్రేయర్లను, డస్టర్లను కొనేటందుకుగాను 1958-59 సంవత్సరంలో రు. 0.20 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇంకా 500 స్ప్రేయర్లను, డస్టర్లను కొనటం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.90 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.027 లక్ష మొత్తం విలువ చేసే 15 స్ప్రేయర్లు, డస్టర్లు ఈ జిల్లాలో సరఫరా చేయబడతాయి.

ఆంధ్రప్రదేశ్‌లో పండ్లతోటల అభివృద్ధి

ప్రస్తుతం పండ్లతోటల క్రిందఉన్న ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, క్రొత్త ప్రాంతాలను పండ్లతోటల క్రిందకు తీసికొని రావటం ద్వారా పండ్ల ఉత్పత్తిని పెంచే ఉద్దేశంతో వ్యవసాయోత్పత్తిని వివిధ రకాలుగా అభివృద్ధి పరచి పండ్ల పంటను ఎక్కువ చేయాలనే ప్లానింగు కమిషనువారి సిఫారసులను పురస్కరించుకొని ఈ పథకం 1957-58 సంవత్సరంలో ప్రారంభించబడింది. ఈ పథకం క్రింది రైతులకు పాతతోటల సముద్ధరణకొరకు ఎకరానికి రు. 65/- లు చొప్పున స్వల్పకాలిక ఋణాలు, క్రొత్త ప్రాంతాలను పండ్లతోటల క్రిందకు తీసికొని వచ్చేటందుకు ఎకరానికి రు. 150/-లు మొదలుకొని రు 300/- లు వరకు దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వటానికి ఉద్దేశించబడింది. 1957-58, 1958-59 సంవత్సరాలలో రు. 11.00 లక్షల మొత్తం ఋణాలుగా ఇవ్వబడింది. ఈ పథకాన్ని కొనసాగించటంకోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 8.86 లక్షల మొత్తం ప్రత్యేకించ బడింది. ఇందులో రు. 1.36 లక్షల మొత్తం కడప జిల్లా అనంతరాజు పేటలో ఉండే ఫ్రూట్ స్పెషలిస్టు వద్ద రిజర్వుగా ఉంచబడింది. అవసరమయిన జిల్లాలకు ఇది పంచబడుతుంది. మిగత మొత్తంలో రు. 0 344 లక్ష మొత్తం ఈ పథకం క్రింద ఈ జిల్లాలో ఋణాలివ్వటం కోసం వినియోగించబడుతుంది.

ప్రత్తిపంట అభివృద్ధి పథకం

రెండవ ప్రణాళికా కాలంలో బీళ్ళను, బంజరు భూములను సాగులోనికి తేవడం, అవాంతర పంటలను తొలగించడం, రెండు పంటలను వేయడం, మిశ్రమ వ్యవసాయాన్ని అవలంబించడం, మేలురకం విత్తనాలను సరఫరా చేయడం, రసాయనిక ఎరువులను వాడడం మొదలైనట్టి చర్యలను అవలంబించటం ద్వారా 20,000 బేళ్ళవరకు ప్రత్తి ఉత్పత్తిని పెంచటానికి ఈ పథకం క్రింద ప్రతిపాదింపబడింది. ఒక్కొక్క బేలు 392 పౌనుల బరువు ఉంటుంది. మొదటి మూడు సంవత్సరాల కాలంలోను ప్రత్తి ఉత్పత్తి 12,000 బేళ్ళ దాకా పెరిగింది. ఈ పథకం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.40 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ పథకాన్ని అమలు జరపడానికి, విత్తనాలను కొని పంచడానికి బాధ్యులైన క్రింది ఆఫీసర్ల అధీనంలో పై మొత్తం ఉంచబడింది.

		రూపాయలు, లక్షలలో
1.	కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు, వ్యవసాయశాఖ డైరెక్టరేటు.	0.9190
2.	అసిస్టెంటు కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు, అదిలాబాదు.	0.1495
3.	అసిస్టెంటు కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు, కడప.	0.1743
4.	అసిస్టెంటు కాటన్ ఎక్స్టెన్షన్ ఆఫీసరు, గుంటూరు.	0.1572
	మొత్తం	1.4000

ఈ జిల్లాలో 12,000 ఇంపీరియల్ మణుగుల ప్రత్తి విత్తనాలు పంచబడతాయి. ఇవి 97050 ఎకరాలలో నాటబడతాయి. ఇందుమూలంగా అదనంగా 2072 బేళ్ళ ప్రత్తి ఉత్పత్తి చేయబడుతుంది.

చెరకు పంటకు ఎరువు విస్తారంగా వేయటానికి సంబంధించిన పథకం

పంట దిగుబడి ఎక్కువగా ఉండేటందుకోసం చెరకుపంటకు బాగా ఎరువుల్ని వేయటం గురించి విస్తృతంగా ప్రచారం చేయటానికి ఈ పథకం ఉద్దేశించబడింది. 1958–59 సంవత్సరపు ఉత్తరభాగంలో ఈ పథకం అమలుపరచబడింది. వివిధ కేంద్రాలలో ఈ పని కొనసాగించబడుతున్నది. ఆంధ్రలో 28 మంది కామ్‌గార్లు, తెలంగాణాలో 12 మంది కామ్‌గార్లు వివిధ కేంద్రాలలో పనిచేస్తున్నారు. 1959–60 సంవత్సరంలో ఈ పథకాన్ని కొనసాగించడానికి ప్రతిపాదించబడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 0.30 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ పథకంవల్ల ఈ జిల్లాలో చెరకు పండించేవారు కూడ లాభం పొందుతారు.

జీడితోటల అభివృద్ధి

రాజ్యంలో విస్తారంగా ఉన్న బంజరు భూమిని జీడితోటల క్రిందకు తీసుకొని వచ్చే ఉద్దేశంతో క్రొత్తగా ఎన్నిక చేయబడిన ప్రాంతాలలో నాటేటందుకు 15,000 పౌన్ల మంచి రకం విత్తనాలను సేకరించటానికి ప్రతిపాదింపబడింది. తగిన ప్రాంతాలను ఎన్నిక చేసి, జీడితోటలను విస్తరింప చేసే నిమిత్తం శ్రీకాకుళం, తూర్పుగోదావరి, గుంటూరు జిల్లాలలోని ప్రదేశాలను సర్వే చేయటానికి కూడ ప్రతిపాదింపబడింది. జీడితోటల క్రిందకు అదనంగా భూమిని తీసికొని వచ్చేటందుకు వీలుకల్పించే నిమిత్తం ఈ పథకం క్రింద రైతులకు ఎకరానికి రు. 100/– లు చొప్పున అప్పు మంజూరు చేయబడుతుంది.

ఒక క్యాషునట్ డెవలప్‌మెంటు ఆఫీసరును, 4 గురు అసిస్టెంట్లను, ఒక అప్పరు డివిజను గుమాస్తాను, 5 మంది జవానులను నియమించటం ద్వారా ఈ పథకం 1958—59 లో అమలు జరుపబడింది. 3,000 ఎకరాల భూమిని జీడితోటల క్రిందకు తీసుకొని రావటానికిగాను అప్పులు ఇవ్వబడినాయి. ఈ పథకాన్ని కొనసాగించటానికి, 6000 ఎకరాల భూమిని జీడితోటల క్రిందకు తీసుకొని రావటానికి గాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 6.11 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో

రు. 0.12 లక్ష మొత్తం జిల్లాల్లో కలిగే అనిశ్చిత అవసరాల నిమిత్తం ప్రధాన కార్యస్థానంలో ప్రత్యేకించి పెట్టబడింది. సిబ్బంది ఖర్చు మొదలగు వాటికోసం రు. 0.11 లక్ష మొత్తం ప్రత్యేకించబడింది. మిగత మొత్తంలో రు. 0.06 లక్ష ఈ జిల్లాలో 60 ఎకరాల భూమిని నీటిపారుదల క్రిందకు తెచ్చే నిమిత్తం అప్పులివ్వటానికి గాను ప్రత్యేకించబడింది.

మేలురకం పండ్లమొక్కల ఉత్పత్తి

పండ్ల తోటలను పెంచుటకుగాను, రైతులకు మేలురకానికి చెందిన ముఖ్యమైన పండ్లమొక్కల అంట్లు లేక కొమ్ములు ఈ పథకం క్రింద సరఫరా చేయబడతాయి. ఈ మొక్కల ఖరీదు తక్కావి రుణాలు ఏ విధంగా వసూలు చేయబడతాయో ఆ విధంగా వసూలు చేయడం జరుగుతుంది. ఈ పథకం నిరుడు సంవత్సరం అమలు జరుపబడింది. 20,950 పండ్ల మొక్కల పంపకం నిమిత్తం పై డబ్బు వినియోగించబడింది. ఇంకా 20,950 పండ్ల మొక్కల సరఫరా నిమిత్తం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.18 లక్ష మొత్తం కేటాయించబడింది ఈ జిల్లాలో 1610 పండ్ల మొక్కలను పంచటం కోసం పై డబ్బులో రు. 0.01 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది.

ఆయిలు ఇంజనులను నడుపుటలో రైతులకు శిక్షణ

ఆయిలు ఇంజనులను సరిగా నడుపుటలోను, నిర్వహించుటలోను రైతులకు శిక్షణ ఇచ్చే ఉద్దేశంతో ఈ పథకం 1957-58 సం. లో అమలు జరుపబడింది. 1957-58, 1958-59 సంవత్సరాల కాలంలో 579 మంది రైతులకు శిక్షణ ఇవ్వబడింది. రు 0.18 లక్ష వ్యయంతో వర్తమాన సంవత్సరంలో 461 మంది రైతులకు శిక్షణ ఇవ్వటానికి ప్రతిపాదించబడింది. ఈ జిల్లాలోని రైతులు కూడ ఈ పథకంవల్ల లాభం పొందుతారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో నూనెగింజల అభివృద్ధికి సంబంధించిన పథకం

మేలురకం విత్తనాలను ఉపయోగించటం, చాలినంత ఎరువును వేయటం. ఒక పంటకు మరో పంటకు మధ్య వేరే పంటలను పండించటం, సస్యరక్షణ చర్యలను తీసికోవటం — ఈ విషయాలను గురించి తీవ్రప్రచారం చేయటం ద్వారాను, ప్రదర్శన పూర్వకంగా తెలియచేయటం ద్వారాను

నూనె విత్తుల ఉత్పత్తిని అధికం చేయటానికి ఈ పథకం ఉద్దేశించబడింది. రాజేంద్రనగరులో ఉన్న ఆయిలుసీడ్సు స్పెషలిస్టు పర్యవేక్షణలో ఈ పథకం ఆంధ్రలో 9 జిల్లాలలోను, తెలంగాణాలో 5 జిల్లాలలోను 1958-59 లో అమలుపరచబడింది. 1958-59లో ఈ క్రింది సిబ్బంది కూడ నియమించ బడినారు.

అసిస్టెంటు ఆయిలు సీడ్సు డెవలప్ మెంటు ఆఫీసర్లు	...	2
అసిస్టెంట్లు	...	11
ఫీల్డుమెన్లు	...	22
అప్పరు డివిజను గుమాస్తాలు	...	4
లోయరు డివిజను గుమాస్తాలు	...	16
టైపిస్టులు	...	3
జీపు డ్రయివర్లు	...	2
జవానులు	...	17
వాచ్ మన్లు	...	2

1959-60 లో ఈ పథకాన్ని కొనసాగించడం కోసం ఆ సంవత్సరపు ప్రణాళికలో రు. 2.71 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ పథకం క్రింద లాభం పొందే 14 జిల్లాలలో ఈ జిల్లా కూడ ఒకటి.

ఆదిలాబాదులో వర్షాధారంవల్ల పండే వరికి సంబంధించిన పథకం

ఈ పథకం 1958-59 లో ఆదిలాబాదునందు ప్రారంభించబడింది. ఈ పథకానికి సంబంధించిన పనికి గాను ఒక అసిస్టెంటు, ఒక ఫీలుమను, ఒక జవాను నియమించ బడినారు. వర్షాధారం వల్ల సాగయ్యే భూమిలో పండించటానికి అనువుగా ఉండి, ఎక్కువ పంట దిగుబడిని ఇచ్చే వరి విత్తనాలను రూపొందించటానికి, వర్షాధారం వల్ల సాగయ్యే భూమిలో వరిని పండించటం కోసం భూసారం విషయంలో తీసికోవలసిన జాగ్రత్తలను గురించి, ఎరువు వాడకం, సాగుబడి పద్ధతులు గురించి, సస్యరక్షణ విషయంలో సమర్థవంతమైన, మితమైన ఖర్చుతో కూడిన పద్ధతులను అవలంబించటం గురించి తెలుసుకోవటానికి ఈ పథకం క్రింద కృషి జరుగుతుంది.

ఈ సంవత్సరంలో ఈ పథకాన్ని కొనసాగించే నిమిత్తం ప్రణాళికలో రు. 0.06 లక్ష మొత్తం కేటాయించబడింది.

ఆంధ్రప్రదేశ్‌లో నలగిరి కమిటీవారి సిఫారసులను అమలు జరపడం కోసం లాంఛన ప్రాయమైన కేటాయింపు

1957–58 లో భారత ప్రభుత్వం వారు వ్యవసాయ పరిపాలనా సంఘాన్ని (అగ్రికల్చరల్ అడ్మినిస్ట్రేటివ్ కమిటీ) ఏర్పాటు చేశారు. రాజ్యాలలో నెలకొల్పడానికి అనుకూలంగా ఉండే నమూనా వ్యవసాయ సంఘాల్ని గురించి, వ్యవసాయశాఖలోని ప్రతివర్గానికి చెందిన సిబ్బంది తమకు అప్పగించబడిన కార్యక్రమాలను జాగ్రత్తతో నిర్వహించేటందుకు వీలుగా అన్ని స్థాయిలలోను వ్యవసాయ శాఖాధికార్లకు అవసరమైన అధికారాలను అప్పగించే పద్ధతులను గురించి రాజ్యాలు పరిశీలనార్థం సిఫారసులను చేయడమే పై సంఘంవారి కర్తవ్యం. సంఘంవారి నివేదిక అందచేయబడింది. సంఘం చేసిన సిఫారసులను పరిశీలించి, అమలు పరచటంకోసం 1959–60 ప్రణాళికలో లాంఛనప్రాయంగా రు. 1.00 లక్ష మొత్తం కేటాయించబడింది. సవివరమైన ప్రతిపాదనలు ఇంకా రూపొందించబడలేదు.

వ్యవసాయోత్పత్తికి సంబంధించిన సూచీలను తయారుచేయడం

రాజ్యంలో వ్యవసాయ ఆదాయానికి సంబంధించిన వివిధ సూచికలను సంకలనం చేయుటమే ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. వ్యవసాయోత్పత్తికి, పంట ధరలకు, వ్యవసాయ వేతనాలకు సంబంధించిన సూచికలు కూడ ఇందులో చేరుతాయి 1957–58 లో ఈ పథకం అమలు జరుపబడింది. 1958–59 లో కొనసాగించబడింది. యీ సంవత్సరంలో కూడ ఈ పథకాన్ని కొనసాగించే నిమిత్తం రు. 0.08 లక్ష మొత్తం కేటాయించబడింది.

పట్వారీల పనిని పర్యవేక్షించడం

భూమి విస్తీర్ణం మొదలయిన వాటిని పట్వారీలు, కరణాలు సిద్ధం చేస్తారు. వీరు వివరాలను అందచేసే విషయంలో తగినంత పర్యవేక్షణ జరిపించడం, భూముల విషయంలో చేయవలసిన సర్దుబాటు వివరాలను తయారుచేయడం, రాజ్యంలో ముఖ్యమైన పంటలు జిల్లా స్థాయిలో ఎన్నెన్ని

ఎకరాల భూమిలో పండించబడుతున్న పన్ను విషయాలకు సంబంధించిన సరియైన గణాంక వివరాలను తయారుచేయడం— ఇవి ఈ పథకం యొక్క లక్ష్యాలు. అవసరమయిన సిబ్బందిని నియమించడం ద్వారా రాజ్యంలోని అన్ని జిల్లాలలోను ఈ పథకాన్ని అమలుపరచడానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.35 లక్ష మొత్తం కేటాయించబడింది.

చిన్నతరహా నీటి పారుదల పనులు

గండ్లుపడ్డ చెరువులు (పి. డబ్ల్యు. డి.)
(బకాయ పనులు, క్రొత్త పథకాలు)

తెలంగాణా ప్రాంతంలో 61,176 ఎకరాల ఆయకట్టుగల దాదాపు 707 గండ్లుపడ్డ చెరువుల మరమ్మతుకోసం ప్రణాళికలో 1959–60 సంవత్సరానికి గాను రు. 39.25 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 2.15 లక్షల మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది. ఈ మొత్తంతో 3,725 ఎకరాల ఆయకట్టుగల 60 చెరువులు మరమ్మతు చేయబడతాయి.

ఆయిలు ఇంజన్ల స్థాపన

ఈ పథకంక్రింద ఆయిలు ఇంజను పంపుసెట్లు కొనుక్కొనేటందుకు గాను తక్కావి ఋణాలు ఇవ్వబడతాయి. ప్రతి రైతుకు రు. 2,000/– లకు మించకుండా ఋణాలు ఇవ్వబడతాయి. ఈ ఋణం తేలిక వాయిదాల పద్ధతిపై వసూలు చేయబడుతుంది. 1959–60 లో 250 ఆయిలు ఇంజన్లు పంపకం చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందుకు గాను ప్రణాళికలో రు. 5 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.20 లక్ష మొత్తం ఈ జిల్లాలో 10 ఆయిలు ఇంజన్ల పంపకం నిమిత్తం ప్రత్యేకించబడింది.

క్రొత్త బావుల త్రవ్వకం, పాత బావుల మరమ్మతు

ఈ పథకంక్రింద రైతులకు క్రొత్త బావులు త్రవ్వుకోడానికి రు. 2,500 లకు మించకుండాను, పాత బావులను మరమ్మతు చేసుకోవడానికి రు. 750 లకు మించకుండాను ఋణాలు ఇవ్వబడతాయి. రెండు దఫాలలో ఋణం మొత్తం చెల్లింపు చేయబడుతుంది. పని మొదలు పెట్టినపుడు ఋణంలో

కొంత భాగం ఇవ్వబడుతుంది. పని చాలవరకు కొనసాగి, సకాలంలో పని ముగుస్తుందని అధికార్లు అభిప్రాయపడినప్పుడు మిగత బుణం చెల్లింపబడుతుంది. తెలంగాణా ప్రాంతంలో 211 క్రొత్త బావుల త్రవ్వకానికి, 142 పాత బావుల మరమ్మత్తులకు గాను బుణాలు మంజూరు చేయటం కోసం 1959–60 ప్రణాళికలో రు. 6.42 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.40 లక్ష మొత్తం ఈజిల్లాకు కేటాయించబడింది. ఈ మొత్తంతో 14 క్రొత్త బావులు త్రవ్వబడతాయి 7 పాత బావులకు మరమ్మత్తు చేయబడుతుంది.

బోరింగు నూతులు

ఈ పథకం క్రింద నూతులలో బోరింగు వేయడానికి అవసరముద్యో యంత్రపరికరాలను కొనటానికి, ప్రస్తుతమున్న బావుల నీటి ఊటను అధికం చేయుటకుగాను వాటికి బోరింగు వేసే నిమిత్తం సిబ్బందిని నియమించడానికి ప్రతిపాదింపబడింది. 136 బావులలో బోరింగు వేసే నిమిత్తం 1959–60 లో రు. 0.19 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.01 లక్ష మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ మొత్తంతో ఈ జిల్లాలోని 6 బావులలో బోరింగు వేయబడుతుంది.

క్రొత్తబావుల సబ్సిడీ పథకం

తెలంగాణా ప్రాంతంలో రైతులు బావులు త్రవ్వకొనేటందుకుగాను ప్రతి బావికి రు. 750/–ల చొప్పున సబ్సిడీ ఇచ్చే నిమిత్తం 1959–60 ప్రణాళికలో రు. 9.375 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంవత్సరంలో 1,250 బావులు త్రవ్వబడతాయని ఆశించబడుతున్నది. పై మొత్తంలో రు. 0.75 లక్ష మొత్తం ఈ జిల్లాలో 100 క్రొత్తబావుల త్రవ్వకం నిమిత్తం ప్రత్యేకించబడింది.

చిన్నతరహా నీటిపారుదల వసుల అభివృద్ధి పథకం

చిన్నతరహా నీటి పారుదల వనరులను పునరుద్ధరించి, అభివృద్ధి పరచటం కోసం ఈ జిల్లాకు రు. 0.25 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ

జిల్లాలో గంప్లపడి, వాడుంటి లేసటువంటి చెరువులు, ముఖ్యంగా ప్రభుత్వం వారిచే స్వాధీనం చేసికోబడిన ఎస్టేట్లలోనివి, పునరుద్ధరించబడి అభివృద్ధి చేయబడతాయి.

పశు గణాభివృద్ధి

పశువైద్య శాఖ ప్రధాన కార్యాలయానికి, జిల్లా కార్యాలయాలకు అదనపు సిబ్బంది నియామకం

పశు వైద్యశాఖ కార్యక్రమాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఎక్కువయిపోతున్న పనిని నిర్వహించేటందుకు వీలుగా 1957-58లో అదనపు సిబ్బంది నియమించబడింది. ఈ సంవత్సరంలో ఈ సిబ్బంది కొనసాగించబడుతుంది. ఇంతేకాక ప్రభుత్వ పశు క్షేత్రాలలోను, ప్రధాన కార్యాలయంలోను, జిల్లా కార్యాలయాలలోను ఇంకా కొంత అదనపు సిబ్బంది నియమించబడుతుంది. ఇందుకుగాను ఈ జిల్లాకు 1959–60 సంవత్సరానికి రు. 0.06 లక్ష మొత్తం కేటాయించబడింది.

పశు వైద్యశాలల స్థాపన

జబ్బుతో బాధపడుతున్న పశువులకు వైద్య సహాయం అందుబాటులో ఉంచడానికి, వాటికి క్రమపద్ధతిలో చికిత్స చేయటానికి గాను ఈ పథకం క్రింద తెలంగాణ ప్రాంతంలోని ముఖ్యమయిన తాలూకా కేంద్రాలలో స్టేషనరీ పశువైద్య శాలలను ఏర్పాటు చేసేటందుకు ప్రతిపాదింపబడింది. పశువైద్య సౌకర్యాలు అవసరమయి ఉండి, ప్రజలు లేక స్థానిక పంచాయితీల నుండి విరాళాలు లభించే స్థలాలలో ఈ వైద్యశాలలు ఏర్పాటు చేయబడతాయి. ప్రతి వైద్యశాల కూడ ఒక వెటిరినరీ అసిస్టెంటు సర్జను ఆధ్వర్యంలో పనిచేస్తుంది. 1959—60 లో తెలంగాణా ప్రాంతంలో ఇదివరకే ఏర్పాటు చేయబడిన పశు వైద్యశాలలను కొనసాగించడమే కాక మరో నాలుగు వైద్యశాలలు ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 0.93 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.092 లక్ష మొత్తం ఈ జిల్లాలో రెండు వైద్యశాలలను కొనసాగించడానికి గాను ప్రత్యేకించబడింది.

చిన్నతరహా పశువైద్యశాలలు

అంటువ్యాధులు వ్యాపించకుండా నిరోధింపడానికి, జబ్బు పడిన పశువులకు వైద్యసహాయం అందచేయడానికి గాను తెలంగాణా ప్రాంతంలో 1959–60 లో 10 చిన్న తరహా పశువైద్యశాలలను ఏర్పాటు చేయటానికి, ఇదివరకే ఏర్పాటు చేయబడిన పశువైద్యశాలలను కొనసాగించడానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను రు. 1.78 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.23 లక్ష మొత్తంతో ఈ జిల్లాలో మరొక చిన్నతరహా పశువైద్యశాలను ఏర్పాటుచేయడానికి, 3 పాతపశువైద్యశాలలను కొనసాగించడానికి ప్రతిపాదింప బడింది.

జిల్లా పశువైద్యాధికార్లకు జీపుల సరఫరా

జిల్లా పశువైద్యాధికార్లు విస్తృతంగా పర్యటించటానికి, వారుతరుచుగాను, అకస్మాత్తుగాను తమ క్రింది సిబ్బంది పనిచేసే ప్రదేశాలకు వెళ్ళి తనిఖీ చేసి సిబ్బందిని జాగ్రదవస్థలో ఉంచటానికి వీలుకలుగచేసే నిమిత్తం ఆ అధికార్లకు సరఫరా చేయడంకోసం ఇదివరకే కొనబడిన జీపులను 1959–60 లో రు. 0.45 లక్ష వ్యయంతో నిర్వహించుటకు ప్రతిపాదింపబడింది. ఇందులో రు. 0.0562 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది.

కోళ్ళ పెంపక విస్తరణ కేంద్రాలు

క్రొత్తగా రెండు కోళ్ళ పెంపక విస్తరణ కేంద్రాలను ఏర్పాటు చేయటానికి, ఇంతకు ముందే ప్రారంభించబడిన నాలుగు కోళ్ళ పెంపక విస్తరణ కేంద్రాలను కొనసాగించటానికి గాను 1959–60 ప్రణాళికలో రు. 1.28 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.53 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది. ఈ మొత్తంతో ఈ జిల్లాలో ఒక క్రొత్త కేంద్రం ప్రారంభించబడుతుంది,

కీలక గ్రామ పథకం

తెలంగాణా ప్రాంతంలో ఇంతకు ముందు ఏర్పాటు చేయబడిన 5 కీలక గ్రామ కేంద్రాలను కొనసాగించటానికి, క్రొత్తగా మరో రెండు కేంద్రాలను ఏర్పాటు చేయుటానికిగాను 1959–60 ప్రణాళికలో రు. 3.65

లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.366 లక్ష మొత్తం ఈ జిల్లాలో ఉన్న కిలక గ్రామ కేంద్రం కొనసాగింపునిమిత్తం ప్రత్యేకించ బడింది.

రాష్ట్ర, జిల్లా పశుప్రదర్శనలు

1959–60 లో ఈ జిల్లాలో ఒక జిల్లా పశు ప్రదర్శనం ఏర్పాటు చేయబడుతుంది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 0.01 లక్ష మొత్తం కేటాయించబడింది.

రిండరు పెస్టు వ్యాధి నిర్మూలనా పథకం

ఈ జిల్లాలో రిండరు పెస్టు వ్యాధి నిర్మూలన ఉద్యమం కోసం రు. 0.944 లక్ష మొత్తం కేటాయించబడింది.

ఆబోతుల పంపకం

ఈ పథకం క్రింద, 1959–60 లో రు. 0.05 లక్ష అంచనా వ్యయంతో ఈ జిల్లాలో మాల్వి, ఒంగోలు, లేక ముర్రా రకానికి చెందిన 5 ఆబోతులను పంచడానికి ప్రతిపాదింపబడింది.

అడవులు

ప్రాంతీయ డివిజన్ల ఏర్పాటు, అదనపు సిబ్బంది నియామకం

భూసార రక్షణ కార్యక్రమాన్ని, భూమి కోరివేతను అరికట్టే పనులను, అడవులను పెంచే కార్యక్రమాన్ని, అడవులలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని, స్వాధీనం చేసికోబడిన పూర్వపు ఎస్టేటు అడవులకు సంబంధించి సరిహద్దులను పర్చరచే పనిని నిర్వహించుటకు గాను 1956–57 లో నియమించబడిన సిబ్బందిని కొనసాగించే నిమిత్తం రు. 0.128 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది.

లక్క ఉత్పత్తి

అదిలాబాదు జిల్లాలోని అటవీప్రాంతాలలో ఉత్పత్తి చేయబడే లక్క వల్ల విదేశీమారక ద్రవ్యం లభించడమేగాక, గ్రామీణ ప్రజలకు కొంత

ఉపాధి కూడ ఏర్పడుచున్నది. ఈ పథకం క్రింద 1959—60 ప్రణాళికలో రు. 0.15 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.12 లక్ష మొత్తం ఈ జిల్లాకు 400 మణుగుల లక్క ఉత్పత్తికిగాను ప్రత్యేకించ బడింది.

కలప అడవులలో కృత్రిమ పద్ధతిపై చెట్ల పెంపకం

భావికాలంలో కలుగబోయే కలప అవసరాలను తీర్చటంకోసం ఖమ్మం, వరంగల్లు, ఆదిలాబాదు, కరీంనగరు జిల్లాలలో కలపనిచ్చే వృక్ష జాతులను పెంచటంకోసం పునరుద్ధరణ క్షేత్రాలను ఏర్పాటు చేసేటందుకు ఈ పథకం క్రింద ప్రతిపాదింపబడింది. 1959–60 సంవత్సరానికిగాను ఈ జిల్లాకు రు. 0.11 లక్ష మొత్తం కేటాయించబడింది. 350 ఎకరాలప్రదేశంలో పునరుద్ధరణ క్షేత్రాలను ఏర్పాటు చేయటం, ఇంతకు ముందే వేయబడిన పాత క్షేత్రాలను నిర్వహించటం జరుగుతుంది.

భవనాల నిర్మాణం

అటవీశాఖ కార్యాలయాలు చాలవరకు అద్దెభవనాల్లో ఏర్పాటు చేయబడి ఉన్నాయి. వీటికి భవనాలను నిర్మించటానికి, జిల్లా అటవీశాఖాధి కార్లకు వసతి గృహాలను నిర్మించడానికి ఈ పథకం ఉద్దేశించ బడింది. ఇంతకుముందే చేకొనబడిన పనిని పూర్తిచేయటం కోసం 1959—60 ప్రణాళి కలో ఈ జిల్లాకు రు. 0.665 లక్ష మొత్తం కేటాయించబడింది.

వన్యమృగ స్థావరాల ఏర్పాటు, రక్షణకు సిబ్బంది

త్వరగా క్షీణించి పోతున్న వన్య మృగ జాతులను రక్షించేటందుకు ఏర్పాటు చేయబడిన 4 వన్య మృగ స్థావరాలను కొనసాగించటం కోసం 1959—60 ప్రణాళికలో రు. 0.56 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ సంవత్సరంలో ఈ జిల్లాకు రు. 0.23 లక్ష మొత్తం కేటాయించబడింది.

రోడ్ల నిర్మాణం

ఖరీదైన కలపను వినియోగంలోకి తీసుకరావటం వల్ల ప్రభుత్వా దాయం పెరుగుతుంది. కలపను బయటికి తీసుకొని వచ్చేటందుకు వీలుగా రెండవ ప్రణాళికా కాలంలో అడవులలో రోడ్లను వేయటానికి ఈ పథకం

క్రింద ఉద్దేశించబడింది. 12 మైళ్ళ రోడ్లను వేయటంకోసం యీ సంవత్సరంలో ఈ జిల్లాకు రు. 0.60 లక్ష మొత్తం కేటాయించబడింది.

భూసార రక్షణ

కాంటూరు బండింగు (సాలోపు గట్లు వేయడం)

తెలంగాణా ప్రాంతంలో భూములు మిట్ట పల్లాలతో కూడుకొని ఉండటంచేత భూసార రక్షణ అనేది చాలా తాలూకాలలో సమస్యగా పరిణమించింది. భూసార క్షీణతను అరికట్టడానికి, భూమిలో తేమను కాపాడడానికి, తద్వారా పంట దిగుబడిని పెంచటానికిగాను సాలోపు గట్లు వేయడం, చదునుచేయడం, సాలోపుల వెంబడి దున్నడం, గట్లపై పైర్లు నాటడం వంటి భూసార రక్షణ చర్యలు తీసికోబడుతున్నాయి. మధ్యరకం, తేలిక రకం భూముల్లో, అందులోను ముఖ్యంగా ఎర్ర ఇసుక భూములలో, గట్లుపోసే కార్యక్రమం అమలు జరుపబడుతుంది. ఆరగాణి ఉండే ప్రాంతాల నుండే ఈ ప్రాంతాలు ఎంపిక చేయబడతాయి. 1955—56 లో ఈ పథకం ప్రారంభించబడింది. 1956—59 సంవత్సరాల కాలంలో 4,453 ఎకరాల్లో సాలోపు గట్లు వేయబడినాయి. ఈ పనులవల్ల లాభం పొందే వారినుండి తగినట్టి ఒప్పందం కుదుర్చుకొన్న తరువాతనే వ్యవసాయదార్ల పొలాల్లో ఈ పనులు నిర్వహించబడతాయి. తెలంగాణా ప్రాంతంలో 6,900 ఎకరాల భూమిలో సాలోపు గట్లు వేయడానికి, అవసరమైన అదనపు సిబ్బందిని నియమించడానికి, ప్రస్తుతమున్న సిబ్బందిని కొనసాగించడానికిగాను 1959—60 ప్రణాళికలో రు. 6.06 లక్షల మొత్తం కేటాయించబడింది.

మత్స్య పరిశ్రమ

పిల్లచేపల పంపకం

చేపల ఉత్పత్తిని పెంచేటందుకుగాను తెలంగాణా ప్రాంతంలోని వివిధ జలాశయాల్లో నిలువ చేసే నిమిత్తం స్థానికంగాను, ఇతర రాజ్యాల నుండి పిల్లచేపలను సేకరించి తెచ్చిపంచడానికి ఈ పథకం క్రింద ఉద్దేశించబడింది. చేపలను త్వరగా రవాణా చేయటంకోసం 3 పిక్-అప్ వానులను కొని ఖమ్మం, నల్లగొండ, అదిలాబాదు జిల్లాలకు సరఫరా చేయుటకుగాను వర్తమాన సంవత్సరంలో రు. 1.00 లక్ష మొత్తం కేటాయించబడింది.

బెస్తల సహకార సంఘాలకు సహాయం

బెస్తలలో చాలమంది పేదవారు. తెలంగాణా ప్రాంతములోని బెస్తల సహకార సంఘాలకు తగ్గింపు ధరలకు నైలాను వలలను సమకూర్చ డమే ఈ పథకం యొక్క ఆశయం. 40 వలలను కొని, సక్రమంగా నిర్వ హింపబడుతున్న బెస్తల సహకార సంఘాలకు పంపకం చేసేనిమిత్తం 1959–60 సం॥లో రు. 0.10 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో 4 వలలు ఈ జిల్లాలో పంపకం చేయబడతాయి. ఈ వలల ఖరీదు బెస్తల నుండి 5 సంవత్సరాల కాలంలో, చేపలు పట్టని నెలలను మినహాయించి, తేలిక వాయిదాలలో వసూలు చేయబడుతుంది.

అదిలాబాదు జిల్లాలో మత్స్య పరిశ్రమాభివృద్ధి

ఈ జిల్లాలో మత్స్య పరిశ్రమను అభివృద్ధి చేసే నిమిత్తం 1958–59లో ప్రత్యేక సిబ్బంది నియమించబడింది. 1959–60 లో ఇది రు. 0.48 లక్ష వ్యయంతో కొనసాగించబడుతుంది. ఈ సంవత్సరంలో అదనంగా 5 లక్షల పౌనుల చేపలు ఉత్పత్తి చేయబడతాయని ఆశించబడుతున్నది.

మత్స్య క్షేత్రాలు

1959–60 లో రు. 1.30 లక్షల మొత్తం వ్యయంతో తెలంగాణాలో 4 మత్స్య క్షేత్రాలను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదించబడింది. ఇందులో ఒక క్షేత్రం ఈ జిల్లాలో రు 0.325 లక్ష వ్యయంతో ఏర్పాటు చేయబడు తుంది. చేతి పరిగెలను పెంచి ఎంపిక చేయబడిన పెద్ద చెరువుల్లోను, జలాశ యాల్లోను నిలువ చేయటం కోసం ఈ మత్స్యక్షేత్రాలు ఉద్దేశించబడినాయి. చేపలను గురించి తెలుసుకోవటానికి ప్రయోగాలు చేయటం కోసం కూడ యివి ఉపయోగపడతాయి.

సహకారం, గిడ్డంగులు, మార్కెట్లు

గ్రామీణ పరపతి సంఘాల విస్తరణ

ఆంధ్ర ప్రాంతంలో అమలులో ఉన్న పథకం పద్ధతి మీదనే ఈ పథకం కూడ రూపొందించబడింది. తెలంగాణా ప్రాంతంలో ఉన్న గ్రామీణ పరపతి సంఘాలను పునర్వ్యవస్థీకరించటం, పటిష్ఠం చేయటం, విస్తరింపచేయటం

ఈ పథకం యొక్క ఉద్దేశం సహకార శాఖ సిబ్బందిని పటిష్ఠం చేయటం ద్వారాను, సెంట్రల్ బ్యాంకులు, పెద్ద తరహా సంఘాలు అదనంగా నియమించిన పర్యవేక్షక, నిర్వాహక సిబ్బందికి అయ్యే ఖర్చు క్రింద సహాయం చేయటం ద్వారాను ఈ పథకం రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలో అమలుజరుపబడింది. 1959-60 సం. లో ఇంతకు ముందు నియమించబడిన సిబ్బందిని కొనసాగించటానికి, తెలంగాణా ప్రాంతంలో క్రొత్తగా 650 చిన్న తరహా సంఘాలను ఏర్పాటు చేయటానికి, ప్రస్తుతం ఉన్న 500 చిన్న తరహా సంఘాలను పటిష్ఠం చేయటానికి నిర్వాహక సిబ్బంది ఖర్చు క్రింద ధన సహాయంచేయటానికి ప్రతిపాదింపబడింది. రు. 300 లక్షల వరకు స్వల్ప కాలికఋణాల పరిమితిని, రు. 30 లక్షల వరకు మధ్యకాలిక ఋణాల పరిమితిని పెంచటానికి కూడ ప్రతిపాదింపబడింది. అపెక్సు బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులు అప్పు తీసుకొనే స్తోమతను ఎక్కువ చేసుకోవటానికి, తద్వారా అవి అప్పులిచ్చే సౌకర్యాన్ని అధికం చేసుకోవటానికి వీలు కలిగించే నిమిత్తం వాటి వాటా మూలధనాల క్రింద ఇంకా ఎక్కువగా ప్రభుత్వం డబ్బును ఇవ్వడానికి ప్రతిపాదింపబడింది. ఇప్పుడున్న జిల్లా కార్యాలయాలు రెండు డిప్యూటీ రిజిస్ట్రార్ల సర్కిళ్ల క్రింద పునర్వ్యవస్థీకరించబడతాయి. డిప్యూటీ రిజిస్ట్రార్లకు సహాయపడే నిమిత్తం సహకార సబ్ రిజిస్ట్రార్లు, సీనియరు, జూనియరు ఇనస్పెక్టర్లతో కూడిన అదనపు సిబ్బంది నియమించబడుతుంది. కార్యనిర్వాహక శాఖనుండి ఆడిటు శాఖను విడతీసే పథకం కూడ ఈ సంవత్సరములోనే అమలు జరుపబడుతుంది.

ఈ కార్యక్రమం క్రింద ఈ జిల్లాలో క్రొత్తగా 200 చిన్న తరహా సంఘాలు ఏర్పాటు చేయబడతాయి. ప్రస్తుతమున్న 55 చిన్న తరహా సంఘాలు పటిష్ఠం చేయబడతాయి. పాతసంఘాల్లో 23,700 మంది సభ్యులు, క్రొత్త సంఘాల్లో 6,000 మంది సభ్యులు చేర్చుకోబడతారు. రు. 33 లక్షల వరకు స్వల్పకాలిక ఋణాలు, రు. 8 లక్షల వరకు మధ్య కాలిక ఋణాలు ఇవ్వబడతాయి.

పై కార్యక్రమం అమలు జరపటంకోసం ఈ జిల్లాకు రు. 1,66,017లు కేటాయించబడినాయి. పై సబ్బు క్రింది విధంగా వినియోగించబడుతుంది.

	రూపాయలు
1. చిన్నతరహా సంఘాలకు సబ్సిడీలు.	
(ఏ) 1958—59 లో ప్రారంభించబడిన సంఘాలకు	4,000
(బి) 1959—60లో ఏర్పాటు చేయబడబోయే క్రొత్త సంఘాలకు	7,000
2. పెద్దతరహా సంఘాలకు సబ్సిడీలు.	4,000
3. సెంట్రలు బ్యాంకులకు సహాయం.	
(ఏ) సెక్రటరీగా నియమించబడిన కో—ఆపరేటివ్ సబ్—రిజిస్ట్రారు జీతభత్యాలకు	3,300
(బి) ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగా పనిచేయుటకు నియమించబడిన సీనియరు ఇనస్పెక్టరు జీతభత్యాలకు	1,500
(సి) గత సంవత్సరాల్లో నియమించబడిన సూపరువైజరుల జీతభత్యాలకు	3,000
(డి) ఈ సంవత్సరంలో నియమించబడే సూపరువైజరుల జీతభత్యాలకు	2,400
(ఇ) అకౌంటెంటు, లోయరుడివిజను గుమాస్తా మొదలయిన సిబ్బంది జీతభత్యాలకు	2,800
4. అదనపు సిబ్బంది జీతభత్యాలకు	
(ఏ) 1957-58 లో అదనంగా నియమించబడిన సేల్ ఆఫీసర్లు	2,167
(బి) 1957—58 లో అదనంగా నియమించబడిన ఆడిటు సిబ్బందికి	21,000
(సి) సహకార సబ్ రిజిస్ట్రారు, టైపిస్టు, జవానులకు	5,200
(డి) 1958—59లో అదనంగా నియమించబడిన ఆడిటు సిబ్బందికి	22,000

		రూపాయలు
(ఇ)	రెండు కో-ఆపరేటివ్ సర్కిళ్ళగా జిల్లాలను విభాగించుటకు	24,550
(ఎఫ్)	అదనపు తాలుకా ఇనస్పెక్టర్లకు	21,400
(జి)	సర్కిలుకు వుంగ్గురు సహకార సబ్ రిజిస్ట్రార్లు, ఇద్దరు సీనియరు ఇనస్పెక్టర్లు, ఇద్దరు జూనియరు ఇనస్పెక్టర్ల చొప్పున అన్ని సర్కిళ్ళకు అదనపు సిబ్బందికి	36,400
(హెచ్)	1959–60 లో క్రొత్తగా ఏర్పాటు చేయబడబోయే ప్రతి సర్కిలుకు సహకార సబ్ రిజిస్ట్రార్లు, టైపిస్టు మొదలగు వారికి	5,300
	మొత్తం	1,66,017

భూమి తనఖా బ్యాంకుల అభివృద్ధి

ఈ పథకం క్రింద తెలంగాణా ప్రాంతంలో క్రొత్తగా ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటు చేయటానికి దీర్ఘకాలిక ఋణాలు అధికంగా ఇవ్వటానికి తలపెట్టబడింది. 1957–58 లోను, 1958–59 లోను ఈ పథకం అమలు జరుపబడింది. క్రొత్తగా 14 ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులు ఏర్పాటు చేయబడినాయి. రు. 19.32 లక్షల వరకు దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వబడినాయి. ప్రాథమిక భూమి తనఖా బ్యాంకులను ఏర్పాటు చేయటం, పర్యవేక్షించటం, తనఖీ చేయటం నిమిత్తం సహకార సబ్ రిజిస్ట్రార్లు, సీనియరు ఇనస్పెక్టర్లు, సూపరువైజరులతో కూడి అదనపు సిబ్బంది కూడ నియమించబడింది.

ఈ సంవత్సరంలో ఈ జిల్లాలో రు. 2.50 లక్షల వరకు దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వబడతాయి. ఒక భూమి తనఖా బ్యాంకు ఏర్పాటు చేయబడుతుంది. ఈ సంవత్సరానికి రు. 0.183 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది. అది క్రింది విధంగా వినియోగించబడుతుంది.

		రూపాయలు లక్షలలో
1.	నిర్వాహక సిబ్బంది క్రింద ఖర్చు.	
	(ఎ) ముందు సంవత్సరాల్లో ఏర్పాటు చేయబడిన పాత బ్యాంకులకు	0.095
	(బి) ఈ సంవత్సరంలో ఏర్పాటు చేయబడ బోయే క్రొత్త బ్యాంకులకు	0.030
2.	చిల్లర ఖర్చుల క్రింద బ్యాంకులకు సబ్సిడీ.	0.019
3.	భూమి తనఖా బ్యాంకుల పనికోసం నియమించబడే సహకార సబ్‌రిజిస్ట్రార్లు, జవానుల క్రింద ఖర్చు.	
	(ఎ) ముందు సంవత్సరాల్లో నియమించబడిన పాత సిబ్బంది క్రింద.	—
	(బి) 1959—60 లో నియమించబడే క్రొత్త సిబ్బంది క్రింద.	0.039
	మొత్తం	0.183

సహకార మార్కెటింగు అభివృద్ధి

వ్యవసాయదార్లకు స్టోరేజి, గిడ్డంగి, ప్రాసెసింగు, మార్కెటింగు సౌకర్యాలను కలిగించటంద్వారా సహకార మార్కెటింగును అభివృద్ధి చేయడం ఈ పథకం క్రింద ఉద్దేశించబడింది. రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల కాలంలోను ఇది అమలు జరుపబడింది 39 మార్కెటింగు సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. అంతేకాక గిడ్డంగులు మొదలైన వాటిని నిర్మించడంలో ఆర్థిక సహాయం కూడ చేయబడింది.

వర్తమాన సంవత్సరంలో తెలంగాణా ప్రాంతంలో మరో 10 సహకార మార్కెటింగు సంఘాలను ఏర్పాటు చేయటానికి మార్కెటింగు సంఘాల వాటాముల ధనం క్రింద రు. 7 లక్షలను ఇవ్వటానికి ప్రతిపాదించ

బడింది. ఇంతేకాక గిడ్డంగుల నిర్మాణానికి ఆర్థిక సహాయం కూడ చేయ బడుతుంది. సహకార మార్కెటింగు విషయాలకు సంబంధించి సీనియరు ఇనస్పెక్టర్లకు శిక్షణ కూడ ఇవ్వబడుతుంది. ఈ సంవత్సరంలో క్రింది కార్యక్రమాలు ఈ జిల్లాలో అమలు జరుపబడుతాయి.

1. క్రొత్తగా ఒక మార్కెటింగు సంఘం ఏర్పాటు చేయడానికి.
2. ఫలసాయంపై రు. 13.00 లక్షల వరకు ఋణాలు ఇవ్వడం.
3. క్రొత్తగా ఏర్పాటు చేయబడే పెద్దతరహా సంఘాలద్వారా మూడు గిడ్డంగుల నిర్మాణం.

పై కార్యక్రమాన్ని అమలు పరచటంకోసం ఈ జిల్లాకు రు. 1.508 లక్షల మొత్తం కేటాయించబడింది. అది క్రింది విధంగా వినియోగించ బడుతుంది.

	రూపాయలు లక్షలలో
1. మార్కెటింగు సంఘాలకు వాటామూలధనం క్రింద	0.700
2. ఇదివరలో ఏర్పాటు చేయబడిన మార్కెటింగు సంఘాల నిర్వాహక సిబ్బంది క్రింద సబ్సిడీ	0.042
3. ఈ సంవత్సరంలో ఏర్పాటు చేయబడే మార్కెటింగు సంఘాల నిర్వాహక సిబ్బంది క్రింద సబ్సిడీ.	0.016
4. పెద్ద తరహా సంఘాలకు గిడ్డంగులు :	
(ఎ) ఇదివరలో ప్రారంభించబడిన గిడ్డంగుల నిర్మాణం పూర్తి చేయటానికి.	0.150
(బి) 1959—60 లో నిర్మించే గిడ్డంగులకు	0.600
మొత్తం	1.508

పరిశోధన, పరిశీలన, గణాంక వివరాలు

ఈ పథకం క్రింద సహకార శాఖలో ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయబడుతుంది. సహకారశాఖ ద్వారా అమలు జరుపబడే వివిధ పథకాల మూలంగా ప్రజలకు కలిగిన ప్రయోజనాన్ని, ఆ పథకాలను అమలు జరపడం లో తెలియ వచ్చిన అనుభవాన్ని పరిశీలించడానికి, సూత్ర విధానాలను రూపొందించడానికి, సహకార వ్యవస్థలో లోటుపాట్లు ఏమన్నా ఉంటే వాటిని సరిదిద్దుకోనేటందుకు మార్గాలను సూచించడానికి ఈ విభాగం కృషి చేస్తుంది. 1957—58 లో 20 మంది సీనియరు ఇనస్పెక్టర్లను జిల్లాలలో నియమించడం ద్వారాను, గణాంక వివరాల సేకరణ, సంకలనం చేయటం కోసం ప్రధాన కార్యాలయంలో ఒక విభాగం ఏర్పాటు చేయడం ద్వారాను ఈ పథకం అమలు జరుపబడింది. 1958—59 లో ఇది కొనసాగించబడింది.

1959—60 సంవత్సరంలో డిప్యూటి రిజిస్ట్రారు గ్రేడులో ఒక స్టాటిస్టీషియను, ఇద్దరు సీనియరు ఇనస్పెక్టర్లు, ఇద్దరు జూనియరు ఇనస్పెక్టర్లు, ఇద్దరు జవానులతో కూడిన సిబ్బందిని జిల్లాలలోని సిబ్బందికి సూచన లివ్వ టానికి, నియంత్రణ చేయుటకు గాను రిజిస్ట్రారు కార్యాలయంలో నియ మించేటందుకు, క్రొత్తసర్కిళ్ళకు 12 మంది సీనియరు ఇనస్పెక్టర్లను, ప్రతి సర్కిలు ఆఫీసుకు ఒక్కొక్కరు చొప్పున 46 మంది లోయరు డివిజను గుమాస్తాలను నియమించేటందుకు ప్రతిపాదింపబడింది. క్రొత్త విధానాలను రూపొందించి, వాటిని అమలుపరచుటకు విధానాలను రూపొందించుటకు గాను సహకారశాఖలో పరిశోధన, పరిశీలన, ప్రచార విభాగం ఒకటి ఏర్పాటు చేయబడుతుంది. మొట్టమొదటగా ముగ్గురు సహకార సబ్—రిజిస్ట్రార్లు, ముగ్గురు జవానులతో కూడిన సిబ్బంది ఈ విభాగంలో నియమిం చ బ డు తు ం ది. పై కార్యక్రమాన్ని అమలుపరచటంకోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.70 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.34 లక్ష మొత్తం ప్రధాన కార్యాలయంలో నియమించ బడే సిబ్బంది ఖర్చు క్రింద, ప్రచారం మొదలయినవాటి కయ్యే ఖర్చు క్రింద ప్రత్యేకించబడింది. మిగిలిన రు. 1.36 లక్షలలో రు. 6044/— లు ఈ జిల్లాలో నియమించబడే సిబ్బంది ఖర్చు క్రింద కేటాయించబడింది.

సహకార సంఘాల సభ్యులకు, పంచాయతీదార్లకు శిక్షణ

అఖిలభారత సహకార యూనియను ద్వారా భారతప్రభుత్వం వారిచే ప్రతిపాదింపబడిన పథకం నమూనాలో ఈ పథకం రూపొందించ బడింది. ఈ పథకం క్రింద సహకార సిద్ధాంతం యొక్క మూలసూత్రాలను గురించి, ఆచరణను గురించి, లెక్కలను తయారు చేయటం గురించి, సహకార సంస్థల నిర్వహణ గురించి గ్రామీణ పరపతి సంఘాల సభ్యులకు రెండు-మూడు రోజులపాటు, పంచాయతీదారులకు ఒక వారంరోజులపాటు, సహకార సంఘాలలో జీతంతో పనిచేసే వారికి 5 లేక 6 వారాలపాటు శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ జిల్లాలో 1000 మంది సభ్యులకు, 300 మంది పంచాయతీదారులకు, 40 మంది కార్యాలయోద్యోగులకు శిక్షణ ఇవ్వటం కోసం 1959—60 లో రు. 7,246/— లు కేటాయించబడినాయి.

సహకార వ్యవసాయం


సహకార వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేయటం ద్వారాను, వాటా మూలధనం క్రింద, ఎద్దులు కొనుక్కోవటానికి, భూమిని సాగులోనికి తెచ్చి అభివృద్ధి చేయటానికి, వ్యవసాయ పరికరాలు మొదలైన వాటిని కొనుక్కోవటానికిగాను ఋణాల రూపంలోను, గ్రాంట్ల రూపంలోను ధన సహాయం చేయటంద్వారాను భూములేని వ్యవసాయ కూలీలకు భూములలో పునరావాసం కల్పించటానికి ఈ పథకం క్రింద ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 2.22 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 1.34 లక్షలు ఆంధ్ర ప్రణాళిక క్రింద, రు. 0 88 లక్ష తెలంగాణా ప్రణాళిక క్రింద కేటాయించబడినవి. సహకార వ్యవసాయానికి సంబంధించిన పనిని నిర్వహించటానికై ప్రధాన కార్యాలయంలో నియమించబడిన సిబ్బంది జీతభత్యాల క్రింద పై మొత్తంలో రు. 0.28 లక్ష ప్రత్యేకించబడింది. మిగత మొత్తంలో రు. 10,000 లు ఈ జిల్లాకు కేటాయించబడినాయి. ఈ జిల్లాలో యీ సంవత్సరంలో ఏర్పాటు చేయబడబోయే సంఘాలకు ఆర్థిక సహాయం చేయటానికి ఈ డబ్బు వినియోగించబడుతుంది. ఈ జిల్లాలో రెండు క్రొత్త సంఘాలు యీ సంవత్సరంలో 60 మంది సభ్యులతో ఏర్పాటు చేయబడతాయి. 300 ఎకరాల భూమి సాగుచేయబడుతుంది,

రాజ్య గిడ్డంగి కార్పొరేషను

దేశంలో గిడ్డంగుల నిర్మాణావశ్యకతను గురించి పెక్కు కమిటీలు, కమిషన్లు అనేకసార్లు నొక్కి చెప్పాయి. అవి పరపతి సంఘాలకు, పరపతేతర సంఘాలకు మధ్య చక్కని సారధ్యం వహిస్తాయి. ఈ విషయం దృష్ట్యా భారత ప్రభుత్వంవారు కేంద్రగిడ్డంగి కార్పొరేషనును ఏర్పాటుచేశారు. దీనికను గుణంగా తమ తమ రాజ్యాలలో రాజ్య గిడ్డంగి కార్పొరేషన్లను ఏర్పాటు చేయవలసిందిగా రాజ్య ప్రభుత్వాలు కోరబడినాయి. ఈ కార్పొరేషన్లు గిడ్డంగి బోర్డు అజమాయిషీ క్రింద పనిచేస్తాయి. ఈ గిడ్డంగులు ఇచ్చే రసీదులు "నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్సు" గా పరిగణించబడతాయి. ఈ గిడ్డంగులలో వ్యవసాయోత్పత్తులను నిలువచేసుకొనే వారికి అవి ఇచ్చే రసీదులు ధరావతుగా ఉంచుకొని బ్యాంకులు అప్పులను ఇస్తాయి. 1958–59 లో రాజ్య గిడ్డంగి కార్పొరేషను ఒకటి ఈ రాజ్యంలో ఏర్పాటు చేయబడింది. ఈ కార్పొరేషను వాటా మూల ధనం క్రింద ప్రభుత్వం వారు రు. 2.50 లక్షల మొత్తం ఇచ్చారు. ఈ కార్పొరేషను వాటా మూలధనం క్రింద మరి కొంతడబ్బును ఇచ్చేటందుకుగాను యీ సంవత్సరంలో ఆంధ్ర ప్రణాళికలో రు. 5 లక్షలు, తెలంగాణా ప్రణాళికలో రు. 5 లక్షలు కేటాయించబడినాయి. ఈ పథకం క్రింద ఈ జిల్లాలోని రైతులకు కూడ లాభం చేకూరుతుంది.

జాతీయ విస్తరణ సేవా కేంద్రాలు, సామాజికాభివృద్ధి కేంద్రాలు

1959 మార్చి నెల అంతం నాటికి ఈ జిల్లాలో 5 మొదటిదశ బ్లాకులు, ఒక సామాజికాభివృద్ధి బ్లాకు, ఒక బహుళార్థసాధక బ్లాకు, ఒక ప్రీ–ఎక్స్టెన్షన్ బ్లాకు ఉన్నాయి. వీటి వైశాల్యం 422.19 చదరపు మైళ్ళు. ఈ కేంద్రాలలోని గ్రామాల సంఖ్య 934. ఇందు నివసించే జనాభా 5,50,350. భారత ప్రభుత్వంవారి నిర్ణయానుసారంగా 1959 ఏప్రెలు నెల నుండి ఏర్పాటు చేయబడబోయే ప్రతి బ్లాకులో కూడ "ప్రీ–ఎక్స్టెన్షన్" కార్యక్రమం క్రింద ఒక సంవత్సరంపాటు వ్యవసాయరంగంలో తీవ్ర కృషి జరగాలి.


అదిలాబాదు జిల్లా
1-4-59 తేదీ నాటికి ఉన్న
సామాజికాభివృద్ధి ప్రాంతాలు.
బొంబాయి రాజ్యము
బొంబాయి రాజ్యము
ఆదిలాబాదు
సిర్పూరు
నిర్మల్
లక్సెట్టిపేట
చిన్నూరు
నిజామాబాదు జిల్లా
కరీంనగరు జిల్లా
సూచన
రాజ్యసరిహద్దు
జిల్లాసరిహద్దు
తాలూకాసరిహద్దు
బ్లాకుసరిహద్దు
బ్లాకుకేంద్రం
మొదటిదశబ్లాకులు
రెండవదశబ్లాకులు
సామాజికాభివృద్ధిబ్లాకులు
బహుళార్థసాధకబ్లాకులు
ప్రీఎక్స్టెన్షన్ బ్లాకులు

అదేప్రకారం ఈ జిల్లాలోని ఆసిఫాబాదు బ్లాకులో 2–10–1958 నుండి ప్రీ–ఎక్స్టెన్షన్ కార్యక్రమాన్ని అమలు జరపడం ప్రారంభమయింది. 2–10–1958 తేదీ నుండి ప్రీ–ఎక్స్టెన్షన్ కార్యక్రమం ప్రారంభించబడిన బ్లాకు 2–10–1959 తేదీ నుండి మొదటి దశబ్లాకుగా పరిగణించబడుతుంది. 1959–60లో 36 ప్రీ–ఎక్స్టెన్షన్ బ్లాకులు ఈ రాజ్యానికి కేటాయించ బడినాయి. ఇందులో 18 బ్లాకులు 1–4–1959 తేదీ నుండి ప్రారంభించ బడినాయి. మిగిలినవి 2–10–59 తేదీనాడు ప్రారంభించబడినాయి. ఇందులో నిర్మల్; బోత్ బ్లాకులు ఈ జిల్లాలో ఉన్నాయి, నిర్మల్ బ్లాకు 1–4–1959 నుండి, బోత్ బ్లాకు 2–10–1959 నుండి ప్రారంభించబడినాయి. ఆ విధంగా ఈ జిల్లాలో 1–4–1959వ తేదీనాటికి 5 మొదటి దశబ్లాకులు, ఒక సామాజికాభివృద్ధి బ్లాకు, ఒక బహుళార్థసాధకబ్లాకు, 2 ప్రీ-ఎక్స్టెన్షన్ బ్లాకులున్నాయి.

ఈ జిల్లాలో సామాజికాభివృద్ధి కార్యక్రమాన్ని అమలు జరపటం కోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 4,49,600 లు ఋణాల పద్దు క్రింద, రు. 8,22,100 లు గ్రాంట్లు పద్దు క్రింద—మొత్తం రు. 12,71,700 లు కేటాయించబడినాయి.

1–4–1959 వ తేదీనాటికి ఈ జిల్లాలో ఉన్న సామాజికాభివృద్ధి బ్లాకులను చూపే పటం ప్రక్క పుటలో ఇవ్వబడింది.

పంచాయితీలను పటిష్ఠం చేయటం

సిబ్బందికి సంబంధించిన పథకం

పంచాయతీలను పటిష్ఠం చేసే ఉద్దేశంతో జిల్లా స్థాయిలో జిల్లా పంచాయతీ ఆఫీసరును, రెవెన్యూ డివిజను స్థాయిలో డివిజనులు పంచాయతీ ఆఫీసరును, తాలూకా స్థాయిలో (బ్లాకు ప్రాంతాలను మినహాయించి) డిప్యూటి పంచాయతి ఆఫీసరును, బ్లాకు స్థాయిలో పంచాయతీలకు ఎక్స్టెన్షన్ ఆఫీసర్లను నియమించటం, జిల్లా పంచాయతీ ఆఫీసర్ల కార్యాలయాలను పటిష్ఠం చేయటం ద్వారా 1958—59 సంవత్సరంలో పంచాయతీల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా యంత్రాంగం పునర్వ్యవస్థీకరించబడింది. 1959—60 లో ఈ పథకం క్రింద రు. 8.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.120 లక్ష మొత్తం ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషను కార్యాలయంలో నియమించబడిన సిబ్బందిని కొనసాగించేటందుకు, రు. 0.191 లక్ష మొత్తం పశ్చిమ, తూర్పు ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ల కార్యాలయాల్లో నియమించబడిన అదనపు సిబ్బందిని కొనసాగించేటందుకుగాను ప్రత్యేకించబడింది. అధిక వ్యయం అన్యే జిల్లాలకు పంపకంచేసే నిమిత్తం రు. 0.524 లక్ష మొత్తం ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ ఆధీనంలో ఉంచబడింది. మిగిలిన రు. 7.165 లక్షల మొత్తంలో రు. 0.3865 లక్ష 1958—59 లో ఈ జిల్లాలో నియమించబడిన అదనపు సిబ్బంది కొనసాగింపు నిమిత్తం ప్రత్యేకించబడింది.

శిక్షణకు సంబంధించిన పథకం

ఈ పథకం క్రింద సామర్లకోట, రాజేంద్ర నగరులలోని "ఎక్స్టెన్షన్" శిక్షణ కేంద్రాలలో పంచాయతీలకుగాను నియమించబడిన డిప్యూటీ పంచాయతి ఆఫీసర్లకు, ఎక్స్టెన్షన్ ఆఫీసర్లకు, డివిజనల్ పంచాయతి ఆఫీసర్లకు పరిపాలనా నిర్వహణ విషయాలలో శిక్షణ ఇచ్చేటందుకు ప్రతిపాదింపబడింది. ఈ శిక్షణ రెండు మాసాలపాటు ఇవ్వబడుతుంది. తడవకు 40 మంది ఆఫీసర్లకు శిక్షణ ఇవ్వబడుతుంది. మొత్తం 390 మంది పై వర్గాలకు చెందినట్టి ఆఫీసర్లకు 1959—60 లో శిక్షణ ఇవ్వబడుతుంది. ఇందుకు గాను ప్రణాళికలో రు. 2.90 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలోని ఆఫీసర్లకు కూడ ఈ పథకం క్రింద శిక్షణ ఇవ్వబడుతుంది.

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనులు

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల పనుల నిర్వహణకోసం ఈ జిల్లాకు రు. 82.41 లక్షల మొత్తం 1959—60 సంవత్సరానికి కేటాయించ బడింది. వివరాలు క్రింద ఇవ్వబడినాయి.

వరుస సంఖ్య	ప్రాజెక్టు పేరు	1959—60 లో కేటాయించబడిన మొత్తం (రూపాయలు లక్షలలో)	పనివివరం	నీటిపారుదల జరిగే భూమి (ఎకరాలలో)
1.	కడం ప్రాజెక్టు	74.00	సరఫరా కాలువలు, పంటకాలువల త్రవ్వకం, వరదల మూలంగా అవసరమయిన మరమ్మతు పనులకు.	9,800
2.	పోచంపాడు ప్రాజెక్టు (ప్రణాళికలో చేర్చబడలేదు. అయితే దేవనూరు ప్రాజెక్టుకు ప్రత్యామ్నాయంగా చేర్చబడింది.)	5.00	...	వివరాలు అందుబాటులో లేవు.
3.	సీరాల ప్రాజెక్టు	0.91	ప్రధానకాలువ త్రవ్వకం, మేసనరీ పనులకు	1,000
4	స్వర్ణ ప్రాజెక్టు	2.00	పని మొదలు పెట్టుటకు	—

৫ సుద్ధవాగు ప్రాజెక్టు	0.50	పని మొదలు పెట్టుటకు

విద్యుచ్ఛక్తి

తెలంగాణా హైడ్రోథర్మల్ పథకం

(1) రామగుండం థర్మల్ పథకము క్రింద పనులు, (2) నిజాంసాగరు జల విద్యుచ్ఛక్తి పథకము క్రింద పనులు, (3) సిటీ సర్కిల్ పునర్వ్యవస్థీకరణ—ఇవన్నీ ఈ సమగ్ర పథకము క్రిందకు తేబడినాయి. తెలంగాణాకు సమగ్రమైన "గ్రిడ్" నొకదాన్ని ఏర్పాటు చేయటంకోసం అవసరమైన అదనపు ట్రాన్సుమిషను లైన్లను వేయటం, సబ్—స్టేషనులను నిర్మించటం కూడ ఈ పథకం క్రింద జరుగుతుంది. ఈ ప్రాంతంలో ఉన్న అన్ని జల విద్యుచ్ఛక్తి కేంద్రాలను కలిపి విద్యుచ్ఛక్తి వనరులను అభివృద్ధి చేయటమే ఈ పథకం యొక్క ఉద్దేశ్యం. హైదరాబాదు, సికిందరాబాదు నగరాల్లో రోజురోజుకు ఎక్కువవుతున్న విద్యుచ్ఛక్తి అవసరాలను తీర్చటం కోసం విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాట్లను అభివృద్ధిచేయటం కూడ ఈ పథకం క్రింద ఉద్దేశించబడింది. ప్రణాళికలో 1959—60 సంవత్సరానికి ఈ పథకం క్రింద రు. 100.59 లక్షల మొత్తం కేటాయించబడింది. అది క్రింది పనులకు గాను వినియోగించబడుతుంది.

1. ఎల్లుగడ్డ — విజయవాడ 132 కె. వి. లైను, మరియు ఎల్లుగడ్డ—నిజాంసాగరు 33/66 కె.వి. లైను.
2. కరీంనగరు — సిద్దిపేట 66 కె. వి. లైను. (రెండవ సర్క్యూటు.)
3. దాదాపు 200 మైళ్ళ 33 కె. వి. గ్రిడ్ సబ్—ట్రాన్సుమిషను లైన్లు.
4. దాదాపు 500 మైళ్ళ 11 కె. వి. ట్రాన్సు మిషను లైన్లు.
5. హుసేనుసాగరు విద్యుచ్ఛక్తి కేంద్రంలో అదనపు బాయిలరును ఏర్పాటు చేయటంకోసం సివిల్ పనులను ప్రారంభించడానికి,
6. నగర విద్యుచ్ఛక్తి సరఫరాకు అభివృద్ధి పనులు

కేటాయించబడిన రు. 100.59 లక్షలలో ఈ జిల్లా వాటా రు. 3.౮౯ లక్షలు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

1959—60 లో రు. 75.54 లక్షల వ్యయంతో తెలంగాణా ప్రాంతంలో 100 పట్టణాలకు, గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు ప్రతిపాదింప బడింది. ఇందులో రు. 4.54 లక్షల మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ మొత్తంతో 6 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడం జరుగుతుంది.

గ్రామీణ పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు

పరిశ్రమలకు హైద్రాబాదు రాజ్య ప్రభుత్వ సహాయ చట్టంక్రింద ఋణాలు

చిన్నతరహా పరిశ్రమలను అభివృద్ధిచేసేటందుకు గాను ప్రయివేటు రంగంలోని పారిశ్రామికులకు ప్రభుత్వ సహాయ చట్టం (స్టేటు ఎయిడ్ టు ఇండస్ట్రీస్ చట్టం) క్రింద ఋణాలు ఇవ్వటంకోసం రెండవ ప్రణాళికలో రు. 37.40 లక్షల మొత్తం కేటాయించబడింది. మొదటి మూడు సంవత్స రాల్లోను రు. 20 78 లక్షల మొత్తం ఋణాలుగా పంపకం చేయబడింది. ఈ సంవత్సరంలో రు. 7.00 లక్షలు ఈ పథకం క్రింద ఋణాలుగా ఇవ్వటం జరుగుతుంది. ఈ పథకంవల్ల ఈ జిల్లాలోని పారిశ్రామికులకు కూడ లాభం చేకూరుతుంది

పరిశ్రమల శాఖ డైరెక్టరు కార్యాలయాన్ని పటిష్ఠం చేయటం
(జిల్లాల సిబ్బందికి మాత్రం చేయబడిన కేటాయింపు)

రెండవ పంచవర్ష ప్రణాళికలో పేర్కొనబడిన వివిధ పథకాలను జిల్లా స్థాయిలో సక్రమంగాను, సమర్థవంతంగాను అమలుజరపటం కోసం పరిశ్రమల శాఖను పటిష్ఠంచేసే ఉద్దేశంతో తెలంగాణా ప్రాంతం కోసం రెండవ ప్రణాళికలో రు. 6.10 లక్షల మొత్తం కేటాయించబడింది. 1957—58, 1958—59 లలో కొంత అదనపు సిబ్బంది జిల్లాలలో నియమించ బడింది. ఈ సిబ్బందిని కొనసాగించేటందుకు, మరి కొంత అదనపు సిబ్బందిని నియమించేటందుకు గాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 2.25 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో కొంత డబ్బు ఈ జిల్లాలో వినియోగించబడుతుంది.

పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టర్లకు జీపుల సరఫరా

వివిధ పథకాలను సమర్థవంతగా అమలు జరిపేటందుకు వీలు కల్పించే నిమిత్తం తెలంగాణా ప్రాంతంలోని తొమ్మిది జిల్లాలలోను పనిచేస్తున్న పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టర్లు తొమ్మిది మందికి 1958–59 లో జీపులు సరఫరా చేయబడినాయి. ఈ జీపుల నిర్వహణ కోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు 0.30 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో ఒక జీపు ఈ జిల్లాలో ఉపయోగించబడుతున్నది.

బ్లాకు ప్రాంతాలలో నియమించబడిన పరిశ్రమల విస్తరణాధికార్లకు జీతభత్యాలు

బ్లాకు ప్రాంతాల్లో నియమించబడిన పరిశ్రమల విస్తరణాధికార్ల జీతాల క్రింద 1959–60 ప్రణాళికలో రు. 3 00 లక్షల మొత్తం కేటాయించబడింది.

క్రొత్త పథకాలు

చిన్నూరు ప్రాంతంలో టస్సరు సిల్కు పెంపకం, ప్రదర్శనక్షేత్రం

ఈ జిల్లాలోని చిన్నూరు ప్రాంతంలో టస్సరు సిల్కు పెంపకానికి సంబంధించిన ప్రదర్శన పాట్టినొకదాన్ని ఏర్పాటు చేయటం కోసం యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.08 లక్ష కేటాయించబడింది.

చేనేత పరిశ్రమ

చేనేత పారిశ్రామిక సంఘాలకు వాటా మూలధనం, నిర్వాహణ మూల ధనం క్రింద ఋణాలు

చేనేత పారిశ్రామిక సంఘాలలో వాటాలు తీసికొని, వాటిలో సభ్యులుగా చేరటానికి వీలుగా నేతపనివారికి ఈ పథకం క్రింద ఋణాలు ఇవ్వబడతాయి. ఈ సంవత్సరపు తెలంగాణా ప్రణాళికలో ఈ పథకం క్రింద రు. 0.87 లక్ష కేటాయించబడింది. ఇందులో రు. 0.04 లక్ష వాటా

మూలధనంగా ఋణాల రూపంలో పంపకానికి గాను ఈ జిల్లాకు కేటాయించబడింది. ఈ జిల్లాలో ఈ సంవత్సరంలో దాదాపు 200 క్రొత్త మగ్గాలు సహకార వ్యవస్థలోకి తీసుకురాబడతాయని ఆశించబడుతున్నది.

కేంద్ర సంఘం యొక్క మార్కెటింగు వ్యవస్థ విస్తరణ

నేత బట్టలను విరివిగా విక్రయించేటందుకు హైదరాబాదు చేనేత కార్మిక కేంద్ర సహకార సంఘం వారు, ప్రాథమిక చేనేత కార్మిక సంఘాల వారు జిల్లాలో అమ్మకం డిపోలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి డిపోకు రు. 1,500/—లు విలువచేసే కుర్చీలు, బల్లలు మొదలైన సామాను సరఫరా చేయబడుతున్నది. రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాల్లో 53 డిపోలు తెరువబడినాయి. ఈ సంవత్సరంలో ఇంకా 12 డిపోలు తెరవడానికి, చేనేత బట్టలను గురించి తీవ్ర ప్రచారం జరిపించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 1.54 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0 10 లక్ష మొత్తం ఈ జిల్లాలో ఒక డిపోను తెరవటానికి ప్రత్యేకించబడింది.

సాంకేతిక అభివృద్ధి, మేలురకం పరికరాలు

చేనేత పరిశ్రమలో సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధిచేసే ఉద్దేశంతో ఈ పథకం క్రింద చేనేత కార్మికులకు మేలురకం పరికరాలు సరఫరా చేయబడతాయి. ఇందుకుగాను ఈ సంవత్సరంలో రు. 1.91 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.19 లక్ష ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ మొత్తంతో 37 ప్రామాణికమైన రీడ్లు, 33 స్లేలు, సరఫరా చేయబడతాయి.

ముదరా

చేనేత గుడ్డ అమ్మకాన్ని ప్రోత్సహించటం ద్వారా దాని ఉత్పత్తిని అధికం చేసే ఉద్దేశంతో చేనేత గుడ్డ అమ్మకంపై ముదరా ఇవ్వబడుతున్నది. సాధారణంగా రూపాయకు 6 నయాపైసల చొప్పున ముదరా ఇవ్వబడుతుంది. అయితే సంఘాల్లో సరకు నిలువ ఉండిపోయినపుడు మాత్రం దాన్ని అమ్మివేయటంకోసం అప్పుడప్పుడు అదనపు ముదరా కూడ ఇవ్వటానికి అనుమతించబడుతున్నది. ఈ పథకం క్రింద వర్తమాన సంవత్సరపు

ప్రణాళికలో రు. 25.00 లక్షల మొత్తం కేటాయించబడింది ఇందులో రు. 0.30 లక్ష మొత్తం ఈ జిల్లాలో ముదరా ఇవ్వటంకోసం ప్రత్యేకించ బడింది.

రోడ్లు

క్రొత్తరోడ్డు పనులు

తెలంగాణా ప్రాంతంలో క్రొత్త రోడ్డు పనుల నిర్వహణ నిమిత్తం 2959–60లో ఈ పథకం క్రింద రు. 37.69 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 3.15 లక్షలు ఈ జిల్లాకు క్రింది పనుల నిమిత్తం ప్రత్యేకించబడింది.

వరుస సంఖ్య	పథకం పేరు	1959-60 లో చేయబడిన కేటాయింపు (రూపాయలు లక్షలలో)
1	ఆశిఫాబాదు స్టేషను రోడ్డు నుండి సిర్పూరు వరకు మై. 30 రోడ్డు నిర్మాణం	3.05
2	ఉట్నూరు నుండి ఇంపన పల్లి వరకు రోడ్డు నిర్మాణం	0.10

విద్య

ప్రాథమిక విద్య

ఈ జిల్లాలో ప్రాథమిక విద్య పద్దు క్రింద రు. 5.25 లక్షల మొత్తం క్రింది పథకాల నిమిత్తం ఖర్చు పెట్టబడుతుంది.

వరుస సంఖ్య	పథకం పేరు	కేటాయించబడిన మొత్తం (లక్షలు రూపాయలలో)
	కొనసాగింపు పథకాలు	
1.	ఈ క్రింద తెలుపబడిన సంవత్సరాలలో ప్రారంభించబడిన ప్రాథమిక పాఠశాలలకోసం, నియమించబడిన అదనపు ఉపాధ్యాయులకొరకు	
	(ఎ) 1956–57 లో (26 పాఠశాలలు)	0 28
	(బి) 1957–58 లో (26 పాఠశాలలు)	0 39
	(సి) 1958–59 లో (26 పాఠశాలలు)	0.25
2.	ఈ క్రింది సంవత్సరాలలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలుగా మార్చబడిన వాలంటరీ ఎయిడెడ్ పాఠశాలలు.	
	(ఎ) 1956–57 లో (7 పాఠశాలలు)	0.03
	(బి) 1957–58 లో (37 పాఠశాలలు)	0,10
	(సి) 1958–59 లో (5 పాఠశాలలు)	0.01
3.	ఈ క్రింది సంవత్సరాలలో జూనియరు బేసిక్ పాఠశాలలుగా మార్చబడిన ప్రాథమిక పాఠశాలలు.	
	(ఎ) 1956–57 లో (10 పాఠశాలలు)	0.02
	(బి) 1957–58 లో (10 పాఠశాలలు)	0.03
	(సి) 1958–59 లో (10 పాఠశాలలు)	0.02
4.	ప్రాథమిక పాఠశాలలకు కుర్చీలు, బల్లలు మొదలగు కొయ్యసామాను, పరికరాలు.	0.02
5.	ఈ క్రింది సంవత్సరాలలో ప్రారంభించబడిన ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, నియమించబడిన అదనపు ఉపాధ్యాయులకొరకు.	
	(ఎ) 1956–57 లో (3 సెక్షనులు)	0.03
	(బి) 1957–58 లో (5 సెక్షనులు)	0 C8
	(సి) 1958–59 లో	0.30

6.	ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలలో ఉపాధ్యాయుల జీతాల పెంపుదలకు.	0.84
7.	1957—58 లో డిప్యూటి ఇన్‌స్పెక్టర్ల కార్యాలయాల్లో నియమించబడిన అదనపు సిబ్బందికి (9 మంది గుమాస్తాలు, ఒక డిప్యూటీ ఇన్‌స్పెక్టరుకు.)	0.07
8.	(ఎ) 1957—58 లో నియమించబడిన ఒక డిప్యూటీ ఇనస్పెక్టరుకు	0.04
	(బి) 1958—59 లో నియమించబడిన ఒక డిప్యూటీ ఇనస్పెక్టరుకు	0 04
9.	జిల్లా విద్యా శాఖాధికారి పర్సనల్ అసిస్టెంటు (1958—59 లో నియమించబడిన) (నియమింపబడవలసి ఉంది)	0.02
10.	జిల్లా విద్యా శాఖాధికారికి జీపు నిర్వహణకు, డ్రయివరుకు	0 05

క్రొత్త పథకాలు

11.	విద్యార్హతలు ఉన్న నిరుద్యోగులకు జీవనోపాధి కల్పించుటకు సంబంధించిన పథకం.	1.05
12	ఉపాధ్యాయుల శిక్షణ కోర్సుకు పంపబడిన ఉపాధ్యాయుల స్థానంలో ఇతరులను నియమించుటకు	0.55
13.	12 ప్రాథమిక పాఠశాలలను జూనియరు బేసికు పాఠశాలలుగా మార్చుటకు.	0.05
14.	ప్రాథమిక పాఠశాలలలో అదనంగా 14 మంది ఉపాధ్యాయులను నియమించుటకు.	0 09
15.	ప్రాథమిక పాఠశాలలకు కుర్చీలు, బల్లలు మొదలగు కొయ్యసామానుకు.	0.01
16.	తాలుకా కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలను మాధ్యమిక పాఠశాలలుగా మార్చడానికి	0.02

17. ప్రయివేటుగా నిర్వహించబడుతున్న 8 లోయరు సెకండరీ పాఠశాలలను స్వాధీనపరచుకొనటానికి, అదనంగా 4 లోయరు సెకండరీ తరగతులను ప్రారంభించటానికి. 0.27

18. ఒక ఎలిమెంటరీ గ్రేడు ట్రయినింగు సెకనును, ఒక సెకండరీ గ్రేడు ట్రయినింగు సెకనును ఏర్పాటు చేయుటకు 0 50

19. పట్టభద్రులయిన ఉపాధ్యాయులకు బేసిక్ విధానాలలో తిరిగి శిక్షణ ఇచ్చుటకు. 0.01

20. డిప్యూటి ఇనస్పెక్టర్ల కార్యాలయాల్లో 9 మంది అటెండర్లను నియమించుటకు. 0.08

మొత్తం 5.25

సెకండరీ విద్య

ఈ జిల్లాలో సెకండరీ విద్యాభివృద్ధి కోసం రు. 1.43 లక్షల మొత్తం కేటాయించబడింది. అది క్రింది విధంగా వినియోగించబడుతుంది.

వరుస సంఖ్య	పథకం పేరు	కేటాయించబడిన మొత్తం (రూపాయలు లక్షలలో)

కొనసాగింపు పథకాలు

1. ఈ క్రింది సంవత్సరాలలో ప్రారంభించబడిన ఎయిడెడ్ సెకండరీ పాఠశాలలకు, అదనపు తరగతులకు గ్రాంట్లు.
   - (ఎ) 1956—57 లో ప్రారంభించబడినవాటికి }
   - (బి) 1957—58 లో ప్రారంభించబడినవాటికి } 0.15
   - (సి) 1958—59 లో ప్రారంభించబడినవాటికి 0.03

2. ఈ క్రింది సంవత్సరాలలో ప్రారంభించబడిన ప్రభుత్వ సెకండరీ పాఠశాలలు, అదనపు తరగతులకు

	(ఎ) 1957–58 లో	0.05
	(బి) 1958–59 లో	0.06
3.	బహుళార్థసాధక పాఠశాలలలో కొన్ని కోర్సులను పునరుద్ధరించటానికి, జీతాలను సవరించటానికి	0.01
4	సెకండరీ పాఠశాలల ఉపాధ్యాయుల జీతాలను పెంచటానికి	0.25
5.	హిందీ ప్రచారం (హిందీ ఉపాధ్యాయులను నియమించుటకు)	0.08

క్రొత్త పథకాలు

6.	ప్రయివేటు ప్రాతిపదిక పై నిర్వహించబడుతున్న సెకండరీ పాఠశాలలను స్వాధీనపరచుకొనటానికి, అదనపు తరగతులు ఏర్పాటు చేయటానికి	0.30
7.	కోర్ సబ్జెక్టుల (మూల పాఠ్యవిషయాలు) అభివృద్ధికి (4 పాఠశాలలు)	0.40
8.	ఎయిడెడ్ సెకండరీ పాఠశాలలకు పరికరాల క్రింద గ్రాంట్లు	0.10
9.	బహుళార్థసాధక పాఠశాలలు, హైయ్యరు సెకండరీ పాఠశాలలలో ఫిజికల్ డైరెక్టర్ల (వ్యాయామ శిక్షకుల) నియామకం	0.01
	మొత్తం	1.43

ఇతర పథకాలు

ఈ జిల్లాలో రు. 0.57 లక్ష మొత్తం క్రింద చూపబడిన విధంగా ఖర్చు పెట్టడానికి ప్రతిపాదింపబడింది.

కొనసాగింపు పథకాలు

1.	ఎన్.సి.సి , ఎ.సి.సి ల విస్తృతికి	0.30
2.	స్కౌటింగు మరియు గర్ల్ గైడింగుకు.	0.02
3.	రియాయతీ స్కాలరుషిప్పులకు	0.10

క్రొత్త పథకాలు

4.	ఒక జిల్లా గ్రంథాలయము, 3 బ్రాంచి గ్రంథాలయాల స్థాపనకు.	0.11
5.	రియాయతి స్కాలరుషిప్పులకు	0.02
6.	హిందీ విద్యాలయాలకు గ్రాంట్లు	0.01
7.	యువక సంక్షేమ కార్యక్రమాలకు	0.01
	మొత్తం	0.57

వైద్యం

జిల్లా ఆసుపత్రుల స్థాయిని పెంచటం

ఈ సంవత్సరంలో ఈ పథకంకోసం చేయబడిన మొత్తం కేటాయింపు రు. 6.50 లక్షలలో రు. 0.70 లక్ష మొత్తం ఆదిలాబాదులో ఉన్న జిల్లా ఆసుపత్రి స్థాయిని పెంచటంకోసం ఈజిల్లాలో ఈ క్రింది విధంగా వినియోగించబడుతుంది. ఆసుపత్రిలో పడకల సంఖ్య 40 నుండి 60 వరకు పెంచబడి, అదనపు సిబ్బంది నియమించబడుతుంది.

తాలూకా ఆసుపత్రుల స్థాయిని పెంచటం

తెలంగాణా ప్రాంతం లోని తాలూకా ఆసుపత్రుల స్థాయిని పెంచటంకోసం యీ సంవత్సరపు ప్రణాళికలో. రు. 1.50 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.20 లక్ష ఈ జిల్లాకు కేటాయించబడింది. ఈ జిల్లాలోని కొన్ని తాలూకా ఆసుపత్రులలో

ఏర్పాటు చేయబడిన అదనపు పడకలను, సిబ్బందిని నిర్వహించటానికి, మరికొన్ని ఆసుపత్రులను అభివృద్ధిచేయటానికి పై మొత్తం వినియోగించ బడుతుంది.

కుటుంబ నియంత్రణ కేంద్రాలు

దేశంలో జనాభా త్వరితగతిని పెరిగిపోతూ, దేశం యొక్క పరిమిత సాధన సంపత్తిమీద అధికమైన ఒత్తిడిని కలుగచేస్తున్నది. ఈవిషయాలదృష్ట్యా దేశంలో కుటుంబనియంత్రణకు, జనాభా పెరుగుదలను అరికట్టే విషయాలకు ప్రాధాన్యం ఏర్పడింది. 1957-59 లో ఆంధ్రలో 13, తెలంగాణాలో 7 — మొత్తం 20 కుటుంబనియంత్రణ కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ సంవత్సరంలో ఇంకా 10 కేంద్రాలను ఆంధ్రలోను, 5 కేంద్రాలను తెలంగాణాలోను—మొత్తం 15 కేంద్రాలను ఏర్పాటు చేయటానికి, ఇంతకు ముందు ఏర్పాటు చేసినవాటిని నిర్వహించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకు గాను 1959-60 ప్రణాళికలో రు. 0.66 లక్ష మొత్తం కేటాయించ బడింది. ఇందులో రు. 0.02 లక్ష ఆదిలాబాదులోని జిల్లా ఆసుపత్రిలో ఒక కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని ప్రారంభించడానికి గాను ఈ జిల్లాలో వినియోగించబడుతుంది.

సబ్సిడీ ఈయబడు వైద్యాలు

1958-59 లో సబ్సిడీ పద్ధతి పై 37 గ్రామీణ వైద్యశాలలు ప్రారంభించ బడినవి. అవి ఈ సంవత్సరం కొనసాగించబడతాయి. అంతేకాక ఈ సంవత్సరంలో మరో 30 క్రొత్త కేంద్రాలను స్థాపించడానికి గాను 1959-60 ప్రణాళికలో 0.50 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.05 లక్ష మొత్తం ఈ జిల్లాలోని వైద్యశాలలకు ఆయ్యే ఖర్చు నిమిత్తం ప్రత్యేకించబడింది.

క్షయవ్యాధి నివారణోద్యమము

ఈ పథకం క్రింద ఆంధ్ర ప్రణాళికలో రు. 4.00 లక్షల మొత్తం, తెలంగాణా ప్రణాళికలో రు. 2.90 లక్షల మొత్తం — మొత్తం రు. 6.90 లక్షలు కేటాయించబడినాయి. ఇందులో రు 0.10 లక్ష ఈ

జిల్లాకు కేటాయించబడింది. ఆదిలాబాదులోని జిల్లా ఆసుపత్రిలో క్షయ వ్యాధి చికిత్సాలయాన్ని ఏర్పాటు చేయటంకోసం పై డబ్బు వినియోగించ బడుతుంది.

ప్రాథమిక ఆరోగ్యా కేంద్రాలు

ఈ పథకం క్రింద, గ్రామీణ ప్రజల అవసరాలను ఆదుకొనటం కోసం బ్లాకు ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయబడ తాయి. ఈ పథకం కోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 10.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 1.00 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది. ఈ మొత్తంతో ఈ జిల్లాలో 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయబడతాయి. గతంలో స్థాపించబడిన కేంద్రాలు కొనసాగించబడతాయి.

ప్రజారోగ్యం

గ్రామాలకు మందుల పెట్టెల సరఫరా

ఈ పథకం క్రింద జిల్లాకు 12 చొప్పున 108 మందుల పెట్టెలు తెలంగాణా ప్రాంతంలో 1957–58, 1958–59 సంవత్సరాలలో సరఫరా చేయబడినాయి. ఈ 108 మందుల పెట్టెలకు మందులు సరఫరా చేయ టానికి, ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో సరఫరా చేయబడిన 797 పెట్టెలకు కూడ మందులను సరఫరా చేయటానికి గాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.91 లక్ష కేటాయించబడింది. ఈ జిల్లాకు 1957–59 లలో సరఫరా చేయబడిన 12 పెట్టెలకు, ప్రథమ పంచవర్ష ప్రణాళికా కాలంలో సరఫరా చేయబడిన 105 పెట్టెలకు మందులు సరఫరా చేయటానికి గాను పై మొత్తంలో రు. 0.11769 లక్ష మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించ బడింది.

వెనుకబడిన ప్రాంతాలకు ప్రసూతి, శిశు ఆరోగ్యా కేంద్రాలు.

తెలంగాణా ప్రాంతంలోని వెనుకబడిన ప్రాంతాలకు చెందిన గ్రామీణ ప్రజలకు ప్రసూతి, శిశు ఆరోగ్య సౌకర్యాలను కలిగించటానికిగాను 1957-58 లో రెండు ప్రసూతి, శిశు ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయ

బడినాయి. ఈ పథకం కొనసాగించటానికి క్రొత్త ఢిల్లీలోని కార్యాచరణ వర్గం వారు సమ్మతించనందున 1958-59 ప్రణాళికలో ఈ పథకం కోసం ధనం కేటాయించబడలేదు. అయినా ప్రస్తుతమున్న రెండు కేంద్రాలను కొనసాగించటానికి, క్రొత్తగా మరో 6 కేంద్రాలను స్థాపించటానికి గాను 1959-60 ప్రణాళికలో రు. 1.42 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.36 లక్ష మొత్తం ప్రస్తుతం ఈ జిల్లాలో ఉన్న రెండు కేంద్రాల్ని కొనసాగించటానికి గాను వినియోగించబడుతుంది.

విద్యార్థి ఆరోగ్య కేంద్రాలు

రెండు విద్యార్థి ఆరోగ్య కేంద్రాలను పర్పాటు చేయటానికి, ప్రస్తుతమున్న నాలుగు కేంద్రాలను నిర్వహించటానికిగాను యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 3.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు 0.60 లక్ష ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ డబ్బుతో ఒక కేంద్రం ఈ జిల్లాలో పర్పాటు చేయబడుతుంది.

కుటుంబ సంక్షేమ కేంద్రాలు

1959-60 లో తెలంగాణా ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాల్లో 42 కుటుంబ సంక్షేమ కేంద్రాలు పర్పాటు చేయటానికి (ఇందులో 30 కేంద్రాలు 1957-59 లో మంజూరు చేయబడినవి, 12 క్రొత్తగా మంజూరు చేయబడినవి), హైదరాబాదులోని సంక్షేమ కేంద్రాన్ని కొనసాగించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను ప్రణాళికలో రు. 0.99 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలో 4 సంక్షేమ కేంద్రాలు (ఇందులో రెండింటికి ఇంతకు ముందుగాను, మిగత రెండు కేంద్రాలకు క్రొత్తగాను మంజూరు ఇవ్వబడింది.) రు. 0.06613 లక్ష వ్యయంతో స్థాపించబడతాయి.

50 మంది హెల్త్ అసిస్టెంట్లను నియమించటం

తెలంగాణా జిల్లాలలో టీకాలు వేసే కార్యక్రమానికిగాను నియమించబడిన హెల్త్ అసిస్టెంట్ల సంఖ్య చాలినంతగా లేదు. ఇందువల్ల యీ సంవత్సరంలో అధనంగా 50 మంది హెల్త్ అసిస్టెంట్లను నియమించటానికి

ప్రతిపాదింపబడింది. ఇందుకు రు. 0.82 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో 5 గురు హెల్త్ అసిస్టెంట్లు ఈ జిల్లాలో నియమించబడతారు. ఇందుకు రు. 0.062 లక్ష వ్యయమవుతుంది.

లీవ్ రిజర్వు హెల్త్ ఇనస్పెక్టరు పదవులను ఏర్పాటు చేయటం

ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలో 79 మంది రిజర్వు హెల్త్ ఇనస్పెక్టర్లు పని చేస్తుండగా తెలంగాణా ప్రాంతంలో 25 మంది మాత్రమే పనిచేస్తున్నారు అంటు వ్యాధులు ప్రబలినప్పుడు, ప్రస్తుతం పనిచేస్తున్నవారు సెలవులో ఉండినప్పుడు పనిచేసేటందుకు ఈ సిబ్బంది తగినంతగాలేదు. ఈ కారణంగా 1959—60 లో తెలంగాణా ప్రాంతంలో ఇంకా 50 లీవు రిజర్వు హెల్త్ ఇనస్పెక్టర్ల పదవులను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకుగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.08 లక్ష మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.108 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది. ఈ మొత్తంతో 5 హెల్త్ ఇనస్పెక్టర్ల పదవులు ఏర్పాటు చేయబడుతాయి.

ఆరోగ్య విద్యాప్రచార పథకం

1959-60 సం॥ లో ఈ పథకం క్రింద రు. 1.72 లక్షల మొత్తం కేటాయించబడింది ఇందులో రు. 0.17 లక్ష 1957-58 లో 6 జిల్లాలకు కేటాయించబడిన 6 "ఎపిడమిక్ జీపు"ల నిర్వహణను కొనసాగించటానికి, రు 0.83 లక్ష హైదరాబాదులోని హెల్త్ మ్యూజియంలో ఒక విభాగం యొక్క నిర్మాణం మొదలు పెట్టటానికి, రు. 0.72 లక్ష 16 మిల్లీమీటర్ల సౌండు ప్రొజెక్టర్లు కలిగి ఉండే రెండు ప్రచార వ్యానులను కొనడానికిగాను వినియోగించబడతాయి. ఇందులో రు. 2833 లు ప్రస్తుతమున్న ఎపిడమిక్ జీపును కొనసాగించటానికి గాను ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది.

గ్రామీణ పట్టణ నీటి సరఫరా

గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యం పథకాలు

గ్రామీణ ప్రజలకు మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం సౌకర్యాలను కలిగించటమే ఈ పథకం యొక్క ఉద్దేశం. ఈ పథకం క్రింద యీ సంవత్సరపు ప్రణాళికలో రు. 13.28 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో

రు.0.80 లక్ష మొత్తం సిబ్బంది ఖర్చు క్రింద వినియోగించబడుతుంది. మిగత రు. 12.48 లక్షల మొత్తం 1957 మార్చిలో ప్రారంభించబడిన రెండు యూనిట్లను అంటే హైదరాబాదు జిల్లాలోని కట్టేపను యూనిట్టును, మహబూబునగరు జిల్లాలోని గద్వాల యూనిట్టును, 1958–59లో ఆదిలాబాదు జిల్లాలో ప్రారంభించబడిన ఉట్నూరు యూనిట్టును కొనసాగించటానికి వినియోగించబడుతుంది. పైన పేర్కొన్న రు. 12.48 లక్షలు క్రింది విధంగా పై మూడు యూనిట్లకు కేటాయించబడింది.

పథకం పేరు	కేటాయించబడిన మొత్తం (రూపాయలు, లక్షలలో)
1. కట్టేపను యూనిట్టు	1.50
2. గద్వాల యూనిట్టు	3.00
3. ఉట్నూరు యూనిట్టు	7.98
మొత్తం	12.48

గృహ నిర్మాణం

తక్కువ ఆదాయంగల వర్గాలవారికి గృహ నిర్మాణం

ప్రభుత్వ రంగం

దేశంలో నివాస గృహాల కొరతను తీర్చే ఉద్దేశంతో భారత ప్రభుత్వం వారు తక్కువ ఆదాయం గల వర్గాలవారికి గృహాలను నిర్మించే ఈ పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకం క్రింద నూటికి 80 వంతుల ఖర్చు ఋణ రూపంలో కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా మిగత 20 వంతుల ఖర్చు రాజ్య ప్రభుత్వం భరిస్తుంది. హైదరాబాదు సిటీ ఇంప్రూవ్‌మెంటు బోర్డువారు, సికిందరాబాదు టౌను ఇంప్రూవ్‌మెంటు ట్రస్టువారు, జిల్లా మునిసిపాలిటీలు 257 ఇళ్ళను నిర్మించేటందుకు గాను ఈ సంవత్సరంలో రు. 20.95 లక్షల మొత్తం కేటాయించబడింది. జిల్లాల వారిగా కేటాయించవలసిన డబ్బు విషయమై ఇంకా తుది నిర్ణయం తీసికోబడలేదు.

మునిసిపలు రంగం

ఈ పథకం క్రింద తక్కువ ఆదాయం గల వర్గాలవారికి ఇళ్ళు నిర్మించటంకోసం మునిసిపాలిటీలకు ఋణాలు ఇవ్వబడతాయి. 170 ఇళ్ళ నిర్మాణంకోసం 1959–60 ప్రణాళికలో రు. 4.00 లక్షల మొత్తం కేటాయించబడింది. పై మొత్తం క్రింద చూపిన విధంగా ఋణాలు ఇవ్వబడుతుంది.

			రూపాయలు లక్షలలో
1.	మునిసిపాలిటీలు	...	2.00
2.	హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను	...	1.00
3.	సికిందరాబాదు మునిసిపలు కార్పొరేషను	...	1.00
	మొత్తం	...	4.00

సహకార రంగం

ఈ పథకం క్రింద తెలంగాణా ప్రాంతంలోని సహకార గృహ నిర్మాణ సంఘాల సభ్యులకు. అందును ముఖ్యంగా హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాల్లోని సభ్యులకు క్రొత్త ఇళ్ళను కట్టుకొనేటందుకు గాను దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వబడతాయి. ఈ సంవత్సరంలో 340 గృహాల నిర్మాణం నిమిత్తం ఋణాలు ఇచ్చేటందుకు గాను రు. 20.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.48 లక్షల మొత్తం ఈ జిల్లాలో 8 ఇళ్ళ నిర్మాణం నిమిత్తం ప్రత్యేకించబడింది.

కార్మికులు-కార్మిక సంక్షేమం

ఉద్యోగ సమాచార సేకరణ

ఈ పథకం యొక్క లక్ష్యాలేవంటే :—

1. ఏ తరగతి వారు తక్కువగా ఉన్నారో సరిగా నిర్ణయించేటందుకు వీలుగా ఎంప్లాయిమెంటు ఆఫీసర్లకు ఇంకా ఎక్కువ వివరాలను అందచేయటం ;

2. ఉద్యోగాల్లో చేరగోరేటటువంటి విద్యాభ్యాసం పూర్తి చేసిన యువకులకు, ఇతరులకు ఉద్యోగాలను గురించి, ఉద్యోగావకాశాలను గురించి సలహాలు ఇవ్వటానికి ఎంప్లాయిమెంటు ఆఫీసర్లకు సమాచారం అందచేయటం ;

3. ఏ దేని ఉద్యోగసాధక కేంద్ర ప్రాంతంలో కాని లేక ఉద్యోగ అవకాశాలను నిర్ణయించటానికి నిర్ణయింపబడిన ఏదేని ప్రత్యేక ప్రాంతములో కాని ఉద్యోగాలకు సంబంధించి వచ్చేమార్పులన్ను తెలిసికొనడానికి ఒక విధానాన్ని రూపొందించటం;

4. ప్రతి పరిశ్రమలోను, వృత్తిలోను సంభవించే ఉద్యోగ, నిరుద్యోగ విషయాలను గురించి ముందుగానే సూచించటం.

హైదరాబాదు, వరంగల్లు, విశాఖపట్టణం, విజయవాడ, కర్నూలులలోని ప్రధాన ఉద్యోగ సాధక కేంద్రాలలో ఈ పథకం 1957—58 లో అమలుజరుపబడింది. వీటికి సంబంధించిన కేంద్ర యూనిట్టు హైదరాబాదులోని జాతీయ ఉ్యదోగ సేవా కేంద్ర డైరెక్టరేటులో ఏర్పాటు చేయబడింది. కాకినాడ, గుంటూరు, నిజామాబాదులలోని జిల్లా ఉద్యోగ సాధక కేంద్రాలకు ఈ పథకం 1958—59 లో విస్తరింప చేయటం జరిగింది. విశాఖపట్టణం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, వరంగల్లులలో ప్రయివేటురంగాన్ని గురించి 1959—60 లో పరిశీలించేటందుకు ప్రతిపాదింపబడింది. ఇందుకు గాను జాతీయ ఉద్యోగ సేవా కేంద్ర డైరెక్టరేటులోని కేంద్ర యూనిట్టు ఒక సీనియరు ఆఫీసరు పర్యవేక్షణలోకి తీసుకరాబడి పటిష్ఠం చేయబడుతుంది. పైన పేర్కొన్న సాధక కేంద్రాలలో కూడ అదనపు సిబ్బంది నియమించబడుతుంది. మిగత సాధక కేంద్రాలు ప్రతిదానిలో కూడ ఒక గుమాస్తాను నియమించటంద్వారా వాటిని పటిష్ఠం చేయటానికి ప్రతిపాదింపబడింది. పథకాన్ని అమలు పరచుటకు గాను అయ్యే ఖర్చులో రాజ్యప్రభుత్వ వాటా క్రింద 1959—60 ప్రణాళికలో రు. 0.31 లక్ష మొత్తం కేటాయించబడింది. కేంద్రప్రభుత్వం కూడ రు. 0.47 లక్ష మొత్తం భరిస్తుంది. కేటాయించబడిన మొత్తం రు. 0.78 లక్షలో రు. 0.012 లక్ష మొత్తం యీ జిల్లాకు సంబంధించిన కార్యక్రమమునకు గాను వినియోగించబడుతుంది.

ఉద్యోగుల రాజ్యభీమా పథకం.

కార్మికులకు మాత్రం వైద్య సౌకర్యాలను కలిగించే ఉద్దేశంతో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఈ పథకం 1955 లో అమలు జరపబడింది. భారత ప్రభుత్వం వారి ప్రోత్సాహంతో 1957–58 లో ఈ పథకం క్రింది సౌకర్యాలను భీమా చేసిన కార్మికుల కుటుంబాలకు కూడ విస్తరింప చేయటానికి ప్రతిపాదించబడింది. అయితే ఆ సంవత్సరంలో ఈ పథకాన్ని అమలు పరచటానికి వీలు లేక పోయింది. ఈ పథకం క్రింద వైద్య సౌకర్యాలు రాజ్యంలో భీమా చేసిన కార్మికుల కుటుంబాలకు 26–1–1959 తేది నుండి విస్తరింపచేయబడినాయి. నియమిత వేళల్లో మాత్రం పనిచేసే వైద్యాలయాలు చాల మట్టుకు పూర్తి కాలపు వైద్యాలయాలుగా మార్చ బడినాయి. ఈ పథకం క్రింద రు. 1.80 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.12 లక్ష, భీమా చేసినవారి కుటుంబాలకు వైద్యసౌకర్యాలను విస్తరింప చేసే నిమిత్తం పూర్తి కాలపు వైద్యాలయాలను ఏర్పాటు చేయటానికి, నియమిత వేళల్లో మాత్రం పనిచేసే వాటిని పూర్తి కాలపు వైద్యాలయాలుగా మార్చటానికిగాను ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది.

ఉద్యోగ సాధక కేంద్రాలను ఏర్పాటు చేయటం

రెండవ ప్రణాళిక అంతం నాటికి ప్రతి జిల్లాలోను ఒక ఉద్యోగ సాధక కేంద్రాన్ని ఏర్పాటు చేయటం ద్వారా మొత్తం రాజ్యం అంతటిని ఈ కేంద్రాల పరిమితిలోనికి తీసుకరావాలనే ఆశయంతో 1957-58, 1958–59 లలో నల్లగొండ, నిజామాబాదు, అదిలాబాదు, ఖమ్మం, కరీంనగరులలో 5 ఉద్యోగ సాధక కేంద్రాలు స్థాపించబడినాయి. ఈ సంవత్సరంలో ఈ 5 కేంద్రాలు కొనసాగించబడతాయి ఇందుకు గాను అయ్యేఖర్చులో రాజ్య ప్రభుత్వ వాటా క్రింద ప్రణాళికలో రు. 0.20 లక్ష మొత్తం కేటాయించ బడింది. కేంద్ర ప్రభుత్వ వాటాగా రు. 0.28 లక్ష లభ్యమవుతుంది .ఇందులో రు. 0.106 లక్ష మొత్తం ఆదిలాబాదులోని కేంద్రాన్ని కొనసాగించటంకోసం ప్రత్యేకించబంది.

కార్మిక సంక్షేమ కేంద్రాలు

కార్మిక వర్గాలకు చెందిన స్త్రీ, పురుషులకు, పిల్లలకు వినోద సౌకర్యాలు కలిగించే ఉద్దేశంతో తెలంగాణా ప్రాంతంలో 2 “ఎ” తరగతి

సంక్షేమ కేంద్రాలు, 3 'బి' తరగతి సంక్షేమ కేంద్రాలు 1958–59 లో అద్దె భవనాల్లో ఏర్పాటు చేయబడినాయి. ఈ కేంద్రాలకు వరంగల్లులో మినహా ఇతర ప్రదేశాలలో 1958–59 సం॥ లోనే శాశ్వత భవనాలు కూడ నిర్మించబడినాయి. ఈ సంవత్సరంలో ఇంతకుముందు ఏర్పాటు చేసిన కేంద్రాలను కొనసాగించటమేగాక మరో 2 "బి" తరగతి కేంద్రాలను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. ఈ పథకంకోసం రు. 3.41 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.93 లక్ష మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఈ డబ్బు ఈ జిల్లాలో సిర్పూరుపెద్ద అద్దె భవనములో "బి" తరగతి సంక్షేమ కేంద్రాన్ని ప్రారంభించడానికి, ఈ కేంద్రానికి ఒక శాశ్వత భవనాన్ని నిర్మించటానికి వినియోగించబడుతుంది.

కార్మిక విద్య

తెలంగాణా ప్రాంతంలో 500 మందికంటె తక్కువగా కార్మికులను నియమించే ఫ్యాక్టరీలలో పూర్తికాలపు ఉపాధ్యాయులను నియమించటం ద్వారా 1957–58, 1958–59 లలో 10 కార్మిక విద్యా తరగతులు ఏర్పాటు చేయబడినాయి. ఈ సంవత్సరంలో ఈ తరగతులు కొనసాగించబడతాయి. ఇంతేకాక మరో 4 తరగతులు ప్రారంభించబడతాయి. ఈ జిల్లాలో బెల్లంపల్లిలోని ఫ్యాక్టరీలో ప్రారంభించబడిన ఒక తరగతిని కొనసాగింగించటానికి ఈ జిల్లాకు రు. 0.012 లక్ష మొత్తం కేటాయించబడింది.

కార్మికశాఖ పరిపాలనాయంత్రాంగం విస్తరణ

రెండవ ప్రణాళికా కాలంలో ఎక్కువయిన కార్యకలాపాల దృష్ట్యా కార్మికశాఖలో అదనపు సిబ్బందిని నియమించటం అవసరమయింది. 1957–58 లో 10 మంది అసిస్టెంటు లేబరు ఇనస్పెక్టర్లు, ఒక సంక్షేమ కేంద్రాల సూపరింటెండెంటు, ఇతర సిబ్బంది నియమించబడినారు. 1958–59 లో మంజూరు చేయబడిన నాలుగు అసిస్టెంటు లేబరు ఇనస్పెక్టరు పదవులకుగాను రెండు పదవులు మాత్రం భర్తీ చేయబడినవి. 1959-60 లో పై సిబ్బంది కొనసాగించబడుతుంది. అంతేకాక 10 మంది అసిస్టెంటు లేబరు ఇనస్పెక్టర్లను, అవసరమయిన ఇతర సిబ్బందిని నియమించటం జరుగు తుంది. ఒక జీపు స్టేషను వాగనును కొని డ్రైవరును నియమించటానికి

కూడ ప్రతిపాదించబడింది. ఇందుకుగాను 1959–60 ప్రణాళికలో రు. 1.64 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో కొంత మొత్తం ఈ జిల్లాలోని ఇద్దరు లేబరు ఇన్‌స్పెక్టర్లను, వారి సిబ్బందిని కొనసాగించటానికిగాను వినియోగించబడుతుంది.

వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డు కులాల సంక్షేమం

షెడ్యూల్డు కులాలు

మంచినీటి బావులు

హరిజనులు నివసించే వాడలలో మంచినీటి సదుపాయాలు చాలా అరుదుగా ఉంటాయి. ఇందువల్ల ఈ జిల్లాలో 23 క్రొత్త బావులను త్రవ్వటానికిగాను రు. 0.224 లక్ష, 80 పాత బావులకు మరమ్మత్తు చేయటానికిగాను రు. 0.06 లక్ష కేటాయించబడినాయి.

గృహనిర్మాణం

ఆర్థికంగాను, సాంఘికంగాను హరిజనులు వెనుకబడిఉన్న కారణంగా వారు ఇళ్ళను స్వంతంగా కట్టుకొనే స్థితిలో లేరు. వారు ఇళ్ళు కట్టుకొనేటందుకు ఇంటికి రు. 320/– లు చొప్పున సబ్సిడీ ఇవ్వటానికి ప్రతిపాదింపబడింది. సాధారణంగా నివేశన స్థలాలు కలిగి ఉండి ఇళ్ళు కట్టదలిచే హరిజనులకే సబ్సిడీలు ఇవ్వబడతాయి. తగిన సందర్భాల్లో నివేశన స్థలాలు కూడ ఉచితంగా ఇవ్వబడతాయి. ఈ జిల్లాలో నివేశన స్థలాలకోసం భూమిని స్వాధీనం చేసికోవటానికి రు. 0.101 లక్ష, 40 ఇళ్ళను కట్టే నిమిత్తం రు. 0.128 లక్ష 1959–60 ప్రణాళికలో కేటాయించబడినాయి.

విద్య

హరిజనులు చదువుకొనేటందుకు సహాయం చేసే నిమిత్తం సాంఘిక సేవకులు, స్వచ్ఛంద సంస్థలచేత కొన్ని ప్రయివేటు హాస్టళ్ళు నిర్వహించబడుతున్నాయి. ఈ సంస్థలను ప్రోత్సాహపరిచేటందుకు వాటికి సబ్సిడీలను ఇవ్వటానికి ప్రతిపాదింపబడింది. ఒక్కొక్క బోర్డరుకు విద్యా సంవత్సరానికి

రు. 150/– లు చొప్పున సబ్సిడీ ఇవ్వబడుతుంది. రు. 1.64 లక్షల మొత్తం వ్యయంతో హరిజనులకు ఇంకా 1,093 బోర్డింగు గ్రాంటులను 1959-60 లో ఇవ్వటానికి ప్రతిపాదింపబడింది. ఈ జిల్లాలోని హరిజన విద్యార్థులు కూడ ఈ పథకంవల్ల లాభం పొందుతారు.

దుస్తులు, పుస్తకాలు, పలకలు, విద్యావిషయిక పరికరాలు మొదలైనవి అర్హులైన బీద హరిజన విద్యార్థులకు సరఫరా చేయబడతాయి. ఇంతేకాక ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు రు. 5/–లు లేక రు. 7/–లు చొప్పున స్కాలరుషిప్పులు కూడ ఇవ్వబడతాయి. ఈ సంవత్సరంలో ఈ జిల్లాలోని విద్యార్థుల ప్రయోజనం నిమిత్తం రు. 0.013 లక్ష మొత్తం కేటాయించబడింది. హరిజనులకోసం నిర్వహించబడే గ్రంథాలయాలకు కూడ యీ పథకం క్రింద చేయబడిన కేటాయింపులోనుండి ఆర్థిక సహాయం చేయబడుతుంది.

వైద్యసహాయం

క్షయ, కాన్సరు మొదలయినటువంటి ప్రమాద భరితమైన వ్యాధులతో బాధపడుతున్న హరిజనులు చికిత్సపొందే నిమిత్తం ఆర్థిక సహాయం చేయటానికి ఈ పథకం క్రింద ఉద్దేశించబడింది. ఒక్కొక్క రోగికి రు. 100/-లు మొదలు కొని రు. 500/– లు వరకు ఇట్టి సహాయం చేయబడుతుంది. 250 మంది రోగులకు ఆర్థిక సహాయం చేయుటం కోసం 1959–60 సం. లో రు. 0.25 లక్ష కేటాయించబడింది. ఇందులో రు. 0.03 లక్ష ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. 30 మంది రోగులకు గాను ఈ డబ్బు వినియోగించబడుతుంది.

కుటీర పరిశ్రమలు

చేతిపనులను చేసుకొనే పనివారికి తమ వ్యాపారానికి లేక చేతిపనికి సంబంధించి ఆర్థిక సహాయం చేయటానికి ఈ పథకం ఉద్దేశించబడింది. ఈ పనివారు వ్యక్తిగతంగా గాని సహకార సంఘాల ద్వారాగాని, ఈ సహాయాన్ని పొందవచ్చును. పరికరాలు సమకూర్చుకోవడానికి, ముడి సామగ్రిని కొనుక్కోవడానికి, నిర్వహణ మూలధనానికి ఈ సహాయం ఇవ్వబడుతుంది. 1959–60 లో

లో 33 సంఘాలకు రు. 0.33 లక్ష మేరకు సహాయం చేయటానికి ప్రతిపాదింపబడింది. ఇందులో ఈ జిల్లాలోని 4 సంఘాలకు రు. 0.04 లక్ష మేరకు సహాయం చేయబడుతుంది.

ప్రచారం

అస్పృశ్యతను పాటించడం వలన కలిగే హానిని గురించి వివరించేటందుకు, అస్పృశ్యతను నిర్మూలించేటందుకు ప్రచారం చేసేనిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో ఫిల్ములు స్లయిడులను ప్రదర్శించటానికి, కరపత్రాలు జారీ చేయటానికి, అంతర్వర్ణ భోజనాలు ఏర్పాటు చేయటానికి, హరిజన దినోత్సవాలు, మేలాలు జరపటానికి గాను 1959-60 ప్రణాళికలో రు. 0.17 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ జిల్లాలో కూడ ప్రచార కార్యక్రమం నిర్వహించబడుతుంది.

స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం (గ్రాంట్-ఇన్-ఎయిడ్)

హరిజన సేవక సంఘము, భారత సేవక సమాజము, ఆది హిందూ లీగు మొదలయినటువంటి స్వచ్ఛంద సంస్థలు అస్పృశ్యత నివారణకోసం మంచి కృషి చేస్తున్నాయి. ఈ సంస్థల ద్వారా మంచి ప్రచారం కొనసాగించే నిమిత్తం వీటికి రు. 0.127 లక్ష దాకా 1959-60 లో ఆర్థిక సహాయం చేయటానికి ప్రతిపాదించబడింది. ఈ జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలకు కూడ ఈ పథకం క్రింద లాభం చేకూరుతుంది.

లీగల్ ఎయిడ్, గ్రాంట్-ఇన్-ఎయిడ్

న్యాయ విషయాలలో సహాయం చేసేటందుకు లేక వరదలు, అగ్ని తదితర ప్రకృతి భీభత్సాలకు గురి అయిన వ్యక్తులకు సహాయం చేసే నిమిత్తం 1959-60 లో రు. 0.16 లక్ష మొత్తం వినియోగించబడుతుంది. ఇందులో రు. 0.015 లక్ష మొత్తం ఈ జిల్లాకు ప్రత్యేకించబడింది. ఇందువల్ల 30 మంది ప్రయోజనం పొందుతారు.

సామాజిక మందిరాల నిర్మాణం

హరిజనుల సాంఘిక, సాంస్కృతిక జీవనాన్ని మెరుగుపరచే ఉద్దేశంతో ఒక సామాజిక మందిరాన్ని నిర్మించటానికి 1959—60 లో రు. 0.01 లక్ష మొత్తం ఈ జిల్లాకు కేటాయించబడింది.

విముక్తజాతులు

విద్య

విముక్తజాతులకు చెందిన ఉన్నత, మాధ్యమిక, ప్రాథమిక పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వరుసగా రు. 7/—, రు. 5/— లు చొప్పున స్కాలరు షిప్పులు ఇవ్వటానికి ఈ పథకం క్రింద ప్రతిపాదింపబడింది. స్కాలరు షిప్పులు యివ్వటానికి గాను రు. 0.305 లక్ష, క్రొత్తగా 4 పాఠశాలలను ప్రారంభించటానికి గాను రు. 0.02 లక్ష, హాస్టళ్ళకు సహాయం చేసే నిమిత్తం రు. 0.306 లక్ష ప్రణాళికలో 1959—60కి గాను కేటాయించబడినాయి. ఈ జిల్లాకు చెందిన విముక్తజాతుల విద్యార్థులకు ఈ పథకం క్రింద లాభం చేకూరుతుంది. విముక్తజాతుల హాస్టళ్ళకు కూడ ఈ పథకం క్రింద ప్రయోజనం చేకూరుతుంది.

వ్యవసాయం

బంజారీలను వ్యవసాయంలో స్థిరపరచాలంటే వారికి నాగళ్లు, ఎద్దులు విత్తనాలు, పరికరాలు మొదలయినవి సరఫరా చేయుటం ద్వారా సహాయం చేయటం అవసరం. 1959-60 లో యీ జిల్లాలోని 26 కుటుంబాలకు రు. 0.067 లక్ష వ్యయంతో 18 జతల కాడి ఎద్దులను, విత్తనాలను, పరికరాలను సరఫరా చేయటానికి ప్రతిపాదింపబడింది.

కుటీర పరిశ్రమలు

విముక్తజాతుల వారు తమ కుటీర పరిశ్రమల్ని అభివృద్ధి పరచుకొనేటందుకు రెండవ ప్రణాళిక యొక్క మొదటి మూడు సంవత్సరాలలో ఈ పథకం క్రింద 14 సహకార సంఘాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ చేతిపని వారి యొక్క ప్రయోజనం నిమిత్తం యీ సంవత్సరంలో

అదనంగా 13 సహకార సంఘాలను ఏర్పాటు చేయటానికి ప్రణాళికలో రు 0.13 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ మొత్తంలో రు. 0.01 లక్ష వ్యయంతో ఒక సంఘం ఈ జిల్లాలో ఏర్పాటుచేయబడుతుంది.

ప్రజారోగ్యం

విముక్త జాతులవారికి మంచి నీటి బావులను త్రవ్వించి, పరిశుభ్రమైన నీరు సరఫరా చేయటం ఎంతైనా అవసరం. ఇందువల్ల ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.02 లక్ష 2 క్రొత్త బావులను త్రవ్వటానికి, 2 పాత బావులను మరమ్మత్తు చేయటానికి గాను కేటాయించబడింది.

పునరావాసం

విముక్తజాతుల వారు సహజంగా దేశద్రిమ్మరులు. వారిని ఒకే చోట స్థిరంగా ఉండేటట్లు చేయటం కోసం కాలనీలను ఏర్పాటు చేసి వాటిలో వారిని స్థిరపరచేటట్లు చేయటానికి ప్రతిపాదింపబడింది. యీ సంవత్సరంలో రు. 0.16 లక్ష మొత్తం వ్యయంతో ఆదిలాబాదు జిల్లాలో 50 ఇళ్ళు ఉండే కాలనీ నొకదాన్ని సర్వసౌకర్యాలతోను నిర్మించటానికి ప్రతిపాదింపబడింది.

ఇతర వెనుకబడిన తరగతులు

విద్య

(ఎ) స్కాలరుషిప్పుల మంజూరు :—

హరిజనులు, విముక్త జాతుల వారే కాక ఇతర వెనుకబడిన తరగతుల వారిలో కూడ చాల వెనకబడి, సహాయం అవసరమైనట్టి వారు చాల మంది ఉన్నారు. ఈ జాతులకు చెంది ప్రాథమిక, మాధ్యమిక, హెచ్. ఎస్. సి. తరగతులలో చదువు కొంటున్న విద్యార్థులకు రు. 5/—లు లేక 7/లు చొప్పున స్కాలరుషిప్పులు ప్రతి సంవత్సరం ఇవ్వబడుతున్నాయి. 1959-60 ప్రణాళికలో రు. 0.216 లక్ష మొత్తం ఈ జిల్లాలో 360 స్కాలరుషిప్పులు ఇవ్వటానికి గాను కేటాయించబడింది.

(బి) ప్రయివేటు హాస్టళ్ళకు సహాయం

సంక్షేమ కార్యక్రమంలో ఆసక్తి ఉన్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు వెనుకబడిన తరగతుల వారి కోసం హాస్టళ్ళ నడపటానికి ముందుకు

వస్తున్నారు. క్రొత్త హాస్టళ్ళను నడిపేటందుకు గాను వారికి ఆర్థిక సహాయం చేయబడుతుంది. ఇందుకుగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 1.054 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందువల్ల 703 మంది పోస్టస్లకు లాభం చేకూడుతుందని ఆశించబడుతున్నది. ఈ జిల్లాకు చెందిన స్వచ్ఛంద సంస్థలకు, వ్యక్తులకు కూడ ఈ పథకం క్రింద లాభం చేకూరుతుంది.

(సి) క్రొత్త హాస్టళ్ళను ప్రారంభించటం.

విద్యా సంస్థలకు అనుబంధించబడి ఉన్న హాస్టళ్లు వెనుకబడిన తరగతుల విద్యార్థుల అవసరాలను పూర్తిగా తీర్చలేక పోతున్నందువల్ల తెలంగాణా ప్రాంతంలో తగిన ప్రదేశాల్లో కొన్ని ప్రభుత్వ హాస్టళ్ళను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకు గాను 1959—60 ప్రణాళికలో రు. 0.82 మొత్తం కేటాయించబడింది. ఈ హాస్టళ్ళు ఎక్కడ స్థాపించాలనే విషయం ఇంకా నిర్ణయించబడలేదు.

కుటీర పరిశ్రమలు

ఈ పథకం క్రింద పనివారల పిల్లలు వడ్రంగం, కమ్మరపని మొదలయిన కోర్సులను పరిశ్రమల శాఖచే నడుపబడే గుర్తించబడిన సంస్థలలో చదివేటందుకు గాను ఆ పిల్లలకు స్టయిఫండులు మంజూరు చేయబడుతున్నాయి. 1959—60 లో 17 మంది పనివారల పిల్లలకు స్టయిఫండులు ఇచ్చే నిమిత్తం రు. 850/— లు కేటాయించబడినాయి.

ఈ జిల్లాలోని 2 సహకార సంఘాలకు వాటా మూలధనం క్రింద రు. 0.02 లక్ష వరకు ఆర్థిక సహాయం చేయటానికి కూడ ప్రతిపాదింపబడింది.

షెడ్యూల్డు తెగల సంక్షేమం

విద్యా

స్కాలరుషిప్పుల మంజూరు

ప్రైమరీ, లోయర్, హైయ్యర్ సెకండరీ తరగతులలో చదువుకొంటున్నట్టి తెలంగాణా ప్రాంతంలోని షైబలు తెగల విద్యార్థులకు సంవత్సరంలో 10 నెలల పాటు స్కాలరు షిప్పులు ఇవ్వబడతాయి. ప్రైమరీ

తరగతులలో చదువుకొంటున్న విద్యార్థులకు నెలకు రు. 3/– లు చొప్పున, లోయర్, హైయ్యర్ సెకండరీ తరగతులలో చదువుకొంటున్న విద్యార్థులకు నెలకు రు. 5/– లు చొప్పున యీ స్కాలరుషిప్పులు మంజూరు చేయబడతాయి. 1959–60 లో రు. 0.23 లక్ష మొత్తం వ్యయంతో 965 స్కాలరుషిప్పులను యీ జిల్లాలో ఇవ్వటానికి ప్రతిపాదింపబడింది.

పాఠశాలలను ప్రారంభించటం

కాలనీలలో పునరావాసం కల్పించబడినట్టి ట్రైబలు ప్రజల పిల్లలకు విద్యను గరపేటందుకు గాను ఈ జిల్లాకు రు. 0.0637 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ మొత్తంతో క్రొత్తగా రెండు పాఠశాలలను ప్రారంభించటం, ఇంతకుముందే ప్రారంభించబడిన రెండు పాఠశాలలను నిర్వహించటం జరుగుతుంది.

ట్రయిబలు హాస్టళ్ళను ప్రారంభించటం

ఈ జిల్లాలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలోని ట్రయిబలు తెగల విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలను కలిగించుటకుగాను ఒక హాస్టలు ఏర్పాటు చేయబడింది. రు. 0.086 లక్ష వ్యయంతో యిది యీ సంవత్సరంలో కూడ కొనసాగించబడుతుంది.

ప్రయివేటు హాస్టళ్ళు

ట్రయిబలు తెగల విద్యార్థులకు భోజన వసతి సౌకర్యాలను కలిగించేటందుకుగాను ఈ పథకం క్రింద ప్రయివేటు వ్యక్తులచే నడపబడుతున్న హాస్టళ్ళకు గ్రాంటు–ఇన్–ఎయిడ్ (ఆర్థికసహాయం) ఇవ్వబడుతుంది. సంవత్సరంలో 10 నెలలపాటు ఒక్కొక్క విద్యార్థికి నెలకు రు. 25/- లు చొప్పున యీ సహాయం చేయబడుతుంది. ప్రయివేటు హాస్టళ్ళేవీ లేకపోతే యీ డబ్బు ప్రభుత్వ హాస్టళ్ళలో బోర్డర్ల సంఖ్య పెంచించటానికి వినియోగించబడుతుంది. 1959–60 లో ఈ పథకం కోసం రు. 0.05 లక్ష మొత్తం కేటాయించబడింది.

వ్యవసాయం

కాడి ఎద్దుల సరఫరా

ట్రయిబలు తెగలకు చెందిన వ్యవసాయదారులను శాశ్వతంగా వ్యవసాయంలో స్థిరపరచేటందుకుగాను వారికి ఉచితంగా కాడిఎద్దులు సరఫరా చేయబడుతున్నాయి. ఈ సంవత్సరంలో ఈ జిల్లాకు 40 జతల కాడిఎద్దులను సరఫరా చేసేటందుకుగాను రు. 0.12 లక్ష మొత్తం కేటాయింపబడింది.

విత్తనాలు, పరికరాలు సరఫరా

ట్రయిబలు తెగలవారు వ్యవసాయాన్ని చేపట్టేటందుకు ప్రోత్సహించే ఉద్దేశంతో తెలంగాణా ప్రాంతంలో అర్హమైన ట్రయిబలు కుటుంబాలకు విత్తనాలు, పరికరాలు మొదలయినవి ఉచితంగా సరఫరా చేయబడుతున్నాయి. 1959–60 లో రు.0.015 లక్ష వ్యయంతో ఈ జిల్లాలోని 30 కుటుంబాలకు విత్తనాలు, పరికరాలు సరఫరా చేయటానికి ప్రతిపాదింపబడింది.

కుటీర పరిశ్రమలు

హస్తకళల కేంద్రాలు

ట్రయిబలు కాలనీలలో స్థిరపడినవారి ఆర్థిక పరిస్థితులను అభివృద్ధిపరచే ఉద్దేశంతో రెండవ ప్రణాళికా కాలంలో తెలంగాణా ప్రాంతంలో 16 హస్తకళల కేంద్రాలను ఏర్పాటు చేయటానికి, ట్రయిబలు ప్రజలకు హస్తకళల విషయంలో శిక్షణ యివ్వటానికి ప్రతిపాదింపబడింది. అదే ప్రకారం తెలంగాణా ప్రాంతంలోని ఏజెన్సీ జిల్లాలలో 1956–59 సంవత్సరాల కాలంలో 8 హస్తకళల కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి. యీ సంవత్సరంలో మరో 5 కేంద్రాలను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. పాత కేంద్రాలను కొనసాగించటానికి, క్రొత్త కేంద్రాలను ఏర్పాటు చేయుటకుగాను 1959–60 లో ఈ జిల్లాకు రు. 0.078 లక్ష మొత్తం కేటాయించబడింది.

శిక్షణ - ఉత్పత్తి కేంద్రం

వడ్రంగం, తోళ్ళపని, నేతపని మొదలగు వాటిలో శిక్షణ ఇచ్చేటందుకుగాను ఆదిలాబాదు జిల్లాలో ఒక శిక్షణ - ఉత్పత్తి కేంద్రం 1958-59 లో ఏర్పాటుచేయబడింది. యీ సంవత్సరంలో దీనికొనసాగింపుకుగాను రు. 0.163 లక్ష మొత్తం, ఆదిలాబాదు జిల్లాలో మరొక కేంద్రాన్ని క్రొత్తగా స్థాపించటానికి రు.0.30 లక్ష మొత్తం కేటాయించబడినాయి.

వివిధ విషయాలు

సహకార స్టోర్లు

తెలంగాణా ప్రాంతపు ఏజెన్సీ ప్రదేశాలలో ఏర్పాటు చేయబడి ఉన్న కాలనీల్లో స్థిరపడిన ట్రయిబలు ప్రజలకు కావలసిన దైనికావసర వస్తువులను సరసమయిన ధరలకు అమ్మటంకోసం పై కాలనీలలో సహకార స్టోర్లు ఏర్పాటు చేయబడినాయి. వీటిని కొనసాగించేటందుకుగాను రు. 0.066 లక్ష మొత్తం కేటాయించబడింది.

గొఱెలు, పాడిబఱెల సరఫరా

తమ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవటం కోసం అవసరమున్న ట్రయిబలు ప్రజలకు ఈ పథకం క్రింద ఉచితంగా గొఱెలు, పాడిబఱ్ఱెలు సరఫరా చేయబడతాయి. ఇందుకుగాను 1959-60 సంవత్సరానికి యీ జిల్లాకు రు. 0.09 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ మొత్తంతో 117 గొఱ్ఱెలు, 22 పాడిబఱ్ఱెలు సరఫరా చేయబడతాయి. ఒక్కొక్క ట్రయిబలు కుటుంబానికి ఒక్కొక్క పాడిబఱ్ఱెగాని లేక 5 గొఱెలువరకు గాని సరఫరా చేయ బడతాయి.

ఆరోగ్యం, గృహవసతి, తదితర పథకాలు

గృహవసతి

స్థిరత్వం లేని జీవితం గడిపే మెడ్యూల్డు తెగల ప్రజలకు స్థిరనివాసం కల్పించే ఉద్దేశంతో రెండవ ప్రణాళికా కాలంలో 16 కాలనీలను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. యీ సంవత్సరంలో రు. 0.875 లక్ష

మొత్తం వ్యయంతో 5 కాలనీలను పర్పాటు చేయటానికి ప్రతిపాదింప బడింది. ఇందులో రు. 0.35 లక్ష మొత్తం ఈ జిల్లాలో రెండు కాలనీలను నిర్మించటానికి గాను ప్రత్యేకించబడింది.

రోడ్ల నిర్మాణం

ట్రయిబలు ప్రాంతాల్లో రోడ్డు సౌకర్యాలను అభివృద్ధి చేసే ఉద్దేశంతో క్రొత్త రోడ్లను వేయటానికి, ప్రస్తుతమున్న రోడ్లకు మరమ్మత్తులు చేసి, నిర్వహించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకు గాను ఈ సంవత్సరపు ప్రణాళికలో ఈ జిల్లాకు రు. 0.12 లక్ష మొత్తం కేటాయించబడింది.

గిరిజనవారోత్సవము

అధికారులతోను, మైదానాల్లో నివసించే ప్రజలతోను గిరిజనులు సంబంధాలను కలిగించుకోవటానికి అవకాశాలను కలిగించే ఉద్దేశంతో 1959–60 లో గిరిజనవారోత్సవాన్ని జరిపించటానికి ప్రతిపాదింపబడింది. ఇందుకు గాను ప్రణాళికలో రు. 0.02 లక్ష మొత్తం కేటాయించబడింది.

ప్రజారోగ్యం

క్రొత్తబావుల త్రవ్వకం; పాతబావులకు మరమ్మతు

ట్రయిబలు ప్రజలకు మంచినీటి సౌకర్యాలను కలిగించే ఉద్దేశంతో ఈ జిల్లాకు రు. 0.111 లక్ష మొత్తం కేటాయించబడింది. ఈ మొత్తంతో 15 క్రొత్తబావులు త్రవ్వబడతాయి. 3 పాతబావులకు మరమ్మతు చేయబడుతుంది.

స్త్రీ సంక్షేమ కేంద్రాలు

ట్రయిబలు తెగల స్త్రీలకు ప్రసూతి, శిశు సంక్షేమ సమస్యలను గురించి తెలిపేటందుకు, ఆరోగ్యంగా జీవించే పద్ధతుల్ని గురించి, శుభ్రతను గురించి బోధించేటందుకుగాను ఈ జిల్లాలో ఒక స్త్రీ సంక్షేమ కేంద్రం 1958–59 లో పర్పాటు చేయబడింది. యీ సంవత్సరంలో కూడ రు. 0.10 లక్ష మొత్తం వ్యయంతో దీన్ని కొనసాగించటానికి ప్రతిపాదింపబడింది.

స్వచ్ఛంద సంస్థలకు సహాయం

ఆదిలాబాదు జిల్లాలోని సలివాడవద్ద సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీ వారిచే ఏర్పాటు చేయబడిన ఆశ్రమపాఠశాలకు భవనాన్ని నిర్మించటం కోసం యీ సంవత్సరంలో రు. 0.10 లక్ష మొత్తం మంజూరు చేయబడింది.

స్త్రీ సంక్షేమం

స్త్రీ సంక్షేమశాఖ విభాగాల ఏర్పాటు

తెలంగాణా ప్రాంతంలో స్త్రీ సంక్షేమశాఖ కార్యకలాపాలను విస్తృతంచేసే ఉద్దేశంతో స్త్రీలు పిల్లల సంక్షేమం నిమిత్తం 1959–60 లో 10 స్త్రీ సంక్షేమశాఖ విభాగాలను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. ఇందులో రెండు విభాగాలు ఈ జిల్లాలో ఏర్పాటు చేయబడుతాయి ఇందుకుగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.068 లక్ష కేటాయించబడింది.

వ్యవసాయ కూలీలయిన స్త్రీలు పొలాల్లో పనిచేయటం కోసం యిళ్ళు వదలి దూరంగా పోవాల్సిఉంటుంది. అందువల్ల తమ చిన్న పిల్లలను పెద్ద పిల్లల బాధ్యతకు అప్పగించిపోతారు. ఇటువంటి స్త్రీల సౌకర్యార్థం "క్రేచ్" లను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. 1959–60 లో ఆదిలాబాదు జిల్లాలో ఒక క్రేచ్‌ను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది ఇందుకుగాను ప్రణాళికలో రు. 0.023 లక్ష మొత్తం కేటాయించబడింది.

సాంఘిక సంక్షేమం

సాంఘిక సంక్షేమ విస్తరణ కేంద్రాలు

ఈ పథకం క్రింద అయ్యే ఖర్చులో రాజ్య ప్రభుత్వ వాటా క్రింద ప్రణాళికలో ఈ సంవత్సరానికి గాను రు. 0.257 లక్ష మొత్తం కేటాయించబడింది. ప్రస్తుతమున్న ఒక సాంఘిక సంక్షేమ విస్తరణ కేంద్రాన్ని నిర్వహించటానికి, ఈ జిల్లాలోని మొదటి దశ బ్లాకుప్రాంతంలో సమన్వయ పద్ధతిలో ఒక అదనపు కేంద్రాన్ని ఏర్పాటు చేయటానికిగాను

పై డబ్బు వినియోగించబడుతుంది. ఈ అదనపు కేంద్రానికయ్యే ఖర్చు 5:12:6 నిష్పత్తిలో బ్లాకులు, కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డువారు, రాజ్య ప్రభుత్వం భరిస్తారు. ప్రజలనుండి వసూలుచేయబడే విరాళాలు కూడ ఇందుకుగాను వినియోగించబడతాయి.

సాంఘిక నైతిక పునరుద్ధరణ, సంరక్షణ కార్యక్రమాలు

"కరెక్షనల్ ఇన్‌స్టిట్యూషన్సు" నుండి విడుదల చేయబడే స్త్రీలకుగాను రాజ్యస్థాయిలో ఒక ఆశ్రయకేంద్రాన్ని, 14 జిల్లా-ఆశ్రయ కేంద్రాలను (పురుషులకు 3, స్త్రీలకు 11) ఏర్పాటు చేయటానికి, రాజ్యంలో ఇంతకుముందు ఏర్పాటు చేయబడిన రాజ్య ఆశ్రయ కేంద్రాలను, జిల్లా ఆశ్రయ కేంద్రాలను కొనసాగించడానికి అయ్యే ఖర్చులో రాజ్య ప్రభుత్వ వాటా క్రింద 1959–60 ప్రణాళికలో రు. 6.33 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 0.153 లక్ష మొత్తం ఈ జిల్లాకోసం ప్రత్యేకించబడింది. ఈ మొత్తంతో స్త్రీలకు గాను ఒక జిల్లా ఆశ్రయ కేంద్రం, ఏర్పాటు చేయబడుతుంది.

బిక్షక గృహం

బిక్షగాండ్రకు వసతికల్పించి వారికి ప్రాథమిక విద్యను గరపేటందుకు, పాదరక్షలను తయారు చేయటం, వడ్రంగం, నేతపని, దర్జీపని మొదలయిన చేతి పనులలో శిక్షణ ఇచ్చేటందుకుగాను భోజన, వైద్యసౌకర్యాలతో ఈ జిల్లాలోని మంచిర్యాలలో 1959–60 లో ఒక బిక్షుక గృహాన్ని రు. 0.30 లక్ష అంచనా వ్యయంతో ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది. ఈ డబ్బు గ్రాంట్-ఇన్-ఎయిడ్ పథకం క్రింద సమకూర్చబడుతుంది.

రేడియో ప్రసారం

కమ్యూనిటీ రేడియో సెట్ల స్థాపన, నిర్వహణ

ఈ జిల్లాలో 225 కమ్యూనిటీ రేడియోసెట్లను స్థాపించడానికి ప్రతిపాదింపబడగా అందులో 55 సెట్లను మాత్రం 1956–59 సంవత్సరాలలో స్థాపించటం జరిగింది. ఈ సంవత్సరంలో 120 కమ్యూనిటీ రేడియో సెట్లను

ఏర్పాటు చేసి నిర్వహించటానికి ప్రతిపాదించబడింది ఇంతేగాక 1-4-1959 తేదీకి పూర్వం స్థాపించబడిన సెట్లను కూడ నిర్వహించటానికి ప్రతిపాదించ బడింది. ఇందుకుగాను ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 0.175 లక్ష మొత్తం కేటాయించబడింది.

ప్రచారం

రెండవ పంచవర్ష ప్రణాళికను విజయవంతంగా అమలుపరచటంలో ప్రజలు శ్రద్ధ వహించేటట్లు చేయడానికి వారు సంపూర్ణంగా సహకరించి పాల్గొనేటట్లు చేయడానికి గాను వివిధ పద్ధతుల్లో అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రచారం చేయటానికి ఏకీకృత కార్యక్రమం ఒకటి 1956-57 లో ప్రారంభించబడింది. ఈ కార్యక్రమాన్ని కొనసాగించటంకోసం ఈ సంవత్సరపు ప్రణాళికలో రు. 6.80 లక్షల మొత్తం కేటాయించబడింది. ఇందులో రు. 19,359 లు ఈ జిల్లాలో క్రింది విధంగా వినియోగించటానికి గాను ప్రత్యేకించబడింది.

		రూపాయలు
1.	పర్సనల్ అసిస్టెంటుకు ఇతర సిబ్బందికి జీతాలు, అలవెన్సులు	8,029
2.	సంచారప్రచార వ్యానులకు పెట్రోలు, యితర ఖర్చులు	2,400
3.	జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయబడే ప్రదర్శనలో పాల్గొనటానికి	250
4.	సంగీత నాటకోత్సవాల ఏర్పాటుకు	500
5.	జిల్లా, తాలుకా కేంద్రాలలో ప్రణాళికా వారోత్సవాల ఏర్పాటుకు	900
6.	ఈ జిల్లాలో పనిచేస్తున్న బుఱ్ఱకథ పార్టీల నిర్వహణకు	2,280
7.	సంచార వ్యానుల పరికరాలకు	5,000
	మొత్తం	19,359

అర్థ, గణాంక శాఖ

రాజ్య స్థాయిలో జరిగే గణాంక వివరాల సంకలన కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో సమన్వయ పరచటానికి, సేకరించబడి సంకలనం చేయబడే గణాంక వివరాలను ఇంకా ఉత్తమంగా తయారు చేయటానికి ఉపయోగ పడే "లయజన్ ఏజెన్సీ"గా పని చేయటానికి గాను ఈ జిల్లాలో ఒక జిల్లా గణాంక విభాగం 1959–60 లో ఏర్పాటు చేయబడింది. ఒక జిల్లా గణాంకాధికారి (గెజిటెడ్), ఒక ఎకనామిక్ ఇన్వెస్టిగేటరు, ఒక అప్పరు డివిజను గుమాస్తా, ఇద్దరు జవానులు ఈ శాఖలో నియమించబడినారు. ఈ సంవత్సరంలో కూడ ఈ సిబ్బంది కొనసాగించబడుతుంది. ఇందుకుగాను 1959-60 ప్రణాళికలో రు. 0.10 లక్ష కేటాయించబడింది.

తంతి, తపాలా సౌకర్యాలు

1959–60 లో 17 బ్రాంచి పోస్టుఆఫీసులను, సిర్పూరు, ఖానాపూరు చిన్నూరులలో 3 టెలిగ్రాఫ్ ఆఫీసులను, చిన్నూరు, ఖానాపూరులలో 2 పబ్లిక్ కాల్ ఆఫీసులను ఏర్పాటు చేయటానికి ప్రతిపాదింపబడింది.

రైలు మార్గాలు

ఆదిలాబాదు జిల్లాలో రైల్వేలకు సంబంధించి 1959–60 లో క్రింది కార్యక్రమం అమలు జరపబడుతుంది.

వరుస సంఖ్య	పని పేరు	అంచనా వేయబడిన మొత్తం; వేల రూపాయలలో
1.	ఆదిలాబాదులోని రైల్వేలకు ప్రత్యేక నీటిసరఫరా	119
2.	మంచిర్యాలలో గూడ్సు షెడ్డు సౌకర్యాల అభివృద్ధికి	104

ఆదిలాబాదు జిల్లా ప్రణాళిక, అభివృద్ధి సంఘం సభ్యుల జాబితా

(ఎ) పదవీరీత్యా సభ్యులు

1. కలెక్టరు
2. జిల్లా ప్లానింగు ఆఫీసరు
3. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., నిర్మల్
4. పోలీసు సూపరింటెండెంటు, ఆదిలాబాదు
5. జిల్లా వ్యవసాయ శాఖాధికారి, ఆదిలాబాదు
6. సహకార సంఘాల డిప్యూటి రిజిస్ట్రారు, ఆదిలాబాదు
7. జిల్లా వైద్యాధికారి, ఆదిలాబాదు
8. జిల్లా పశువైద్యాధికారి, ఆదిలాబాదు
9. జిల్లా ఆరోగ్య శాఖాధికారి, ఆదిలాబాదు
10. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, విద్యుచ్ఛక్తి, నిజామాబాదు
11. జిల్లా విద్యా శాఖాధికారి, ఆదిలాబాదు
12. జిల్లా పంచాయతి ఆఫీసరు, ఆదిలాబాదు
13. పరిశ్రమలశాఖ అసిస్టెంటు డైరెక్టరు, ఆదిలాబాదు
14. స్పెషల్ సర్వీసు ఆఫీసరు, ఆదిలాబాదు
15. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, (కన్‌స్ట్రక్షన్), కడం, కడం ప్రాజెక్టు
16. ఎక్జిక్యూటివ్ ఇంజనీరు, (కెనాల్) కడం ప్రాజెక్టు, లింగాపూర్
17. స్పెషల్ ఆఫీసరు, అనిమల్ హస్బెండరి, కడం
18. ఫిషరీస్ అసిస్టెంటు డైరెక్టర్, ఆదిలాబాదు
19. డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, ఆదిలాబాదు
20. డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, నిర్మల్

21. డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, మంచిర్యాల
22. డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, కాగజ్‌నగర్
23. అసిస్టెంటు రేడియో ఇంజనీరు, నిజామాబాదు
24. అసిస్టెంటు ఇంజనీరు, (ప్లానింగు) ఆదిలాబాదు
25. లోకల్ ఇంజనీరు, ఆదిలాబాదు
26. బహుళార్థసాధక ప్రాజెక్టు ఇంజనీరు, ఉట్నూరు
27. అసిస్టెంటు కలెక్టరు, ఆసిఫాబాదు
28. డిప్యూటి కలెక్టరు, నిర్మల్
29. డిప్యూటీ కలెక్టరు, ఆదిలాబాదు
30. ప్రాజెక్టు ఎక్జిక్యూటివ్ ఆఫీసరు, ఉట్నూరు
31. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ఆదిలాబాదు
32. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, లక్సెట్టిపేట
33. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, చెన్నూరు
34. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, సిర్పూరు
35. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ముధోలు
36. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, ఆసిఫాబాదు
37. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, నిర్మల్
38. సిటీమునిసిపాలిటి అధ్యక్షుడు, ఆదిలాబాదు
39. సిటీమునిసిపాలిటి అధ్యక్షుడు, నిర్మల్
40. టౌనుమునిసిపాలిటి అధ్యక్షుడు, బోత్
41. టౌనుమునిసిపాలిటి అధ్యక్షుడు, ఖానాపూరు
42. టౌనుమునిసిపాలిటి అధ్యక్షుడు, మంచిర్యాల.
43. టౌనుమునిసిపాలిటి అధ్యక్షుడు, చెన్నూరు.
44. టౌనుమునిసిపాలిటి అధ్యక్షుడు, ముధోలు
45. టౌనుమునిసిపాలిటి అధ్యక్షుడు, భైంసా
46. టౌనుమునిసిపాలిటి అధ్యక్షుడు, ఆసిఫాబాదు

47. టౌనుమునిసిపాలిటి అధ్యక్షుడు, సిర్పూరు
48. శ్రీ కె. ఆశన్న, ఎం. పి., ఆదిలాబాదు
59. శ్రీ హరిశ్చంద్ర హెడా, ఎం. పి., నిజామాబాదు
50. శ్రీ ఆర్. ఎన్. జౌలన్ వార్, ఎం. ఎల్. ఎ., ఆదిలాబాదు
51. శ్రీ గోపిడిగంగారెడ్డి, ఎం. ఎల్. ఎ., ముధోలు
52. శ్రీ సి. ము_త్తియంరెడ్డి, ఎం. ఎల్. ఎ., నిర్మల్
53. శ్రీ ఎం. కాశిరాం, ఎం. ఎల్. ఎ. c/o జిల్లా కాంగ్రెసుకమిటీ, ఆదిలాబాదు
54. శ్రీ జి. నారాయణరెడ్డి, ఎం. ఎల్. ఎ, ఖానాపూరు
55. శ్రీ వెంకటస్వామి, ఎం. ఎల్. ఎ., సిర్పూరు
56. శ్రీ కె. రాజమల్లు, ఎం. ఎల్. ఎ., చెన్నూరు
57. శ్రీ జి. వి. పీతాంబరరావు, ఎం. ఎల్. ఎ., లక్సెట్టిపేట
58. శ్రీ ఆరిఫ్ ఖాన్, ఎం. ఎల్. సి., ఆదిలాబాదు
59. శ్రీ బి. గంగారాం, ఎం. ఎల్. సి., బెల్లంపల్లి
60. పంచాయితి సమితి అధ్యక్షుడు, లక్సెట్టిపేట
61. శ్రీ గోపాల్ రెడ్డి, పంచాయత్, లక్ష్మన్ చందాతాలూక, నిర్మల్
62. శ్రీ ప్రభాకరరావు, పంచాయత్, లక్ష్మన్ ఇచ్చోడతాలుక, బోత్
63. శ్రీ కిష్టారెడ్డి, (పంచాయత్, ఓమార తాలూక, చెన్నూరు)

బాప ప్రణాళిక, అభివృద్ధి సంఘం సభ్యులు

64. శ్రీ సత్యాజి (పి. ఎ. సి. ఉట్నూరు), ఉట్నూరు
65. శ్రీ బాలక్రిషన్ రావ్ దేశ్ పాండె. (బ్లాకు ప్రణాళిక, అభివృద్ధి సంఘం, ఆదిలాబాదు)
66. శ్రీ విశ్వనాథరావు దేశ్ పాండె (బ్లాకు ప్రణాళిక, అభివృద్ధి సంఘం ఆదిలాబాదు).
67. శ్రీ లక్ష్మన్ రెడ్డి (బ్లాకు ప్రణాళిక, అభివృద్ధి సంఘం, రేవ్ జిపేట) ఖానాపూరు.

68. శ్రీ మురళి మనోహరరావు (పంచాయితి సమితి, లక్సెట్టిపేట).

కేంద్ర సహకార బ్యాంకు

79. శ్రీ దాజి రాజేశ్వరరావు దేశ్‌పాండె, కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు, ఆదిలాబాదు.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు

70. శ్రీ అత్రాం దియోష, ఉట్నూరు.
71. శ్రీ సోపన్‌రావు ధాన్వే, అదిలాబాదు.

హరిజన్ సేవక్ సంఘం

72. శ్రీ ఎం. పి. మల్లయ్య, హరిజనసేవక్ సంఘం అధ్యక్షుడు, బెల్లంపల్లి.

ఇతరులు

73. శ్రీ కె. క్రిషన్‌రావు, జిల్లా కన్వీనరు, భారత సేవక సమాజం, లక్సెట్టిపేట.
74. శ్రీ దాజి శంకరరావు, నిర్మల్, c/o పి. డి. ఎఫ్ ఆఫీసు, నిర్మల్
75. శ్రీ ఎన్. రామరావు, నిర్మల్
76. శ్రీ సోమేశ్వరరెడ్డి, లక్సెట్టిపేట
77. శ్రీ బి. నరసింగరావు, ఖానాపూరు
78. శ్రీ కె. గోపాలరావు, చెన్నూరు (వేమన్‌పల్లి)
79. శ్రీ నాగయ్యరెడ్డి, బెల్లంపల్లి.